మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట
వార్త

# సెప్టెంబర్ 1 పెన్షన్ విద్రోహ దినం

## ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ

**మెదక్ మున్సిపాలిటీ, సెప్టెంబర్1 ప్రభాతవార్త:** సీపీఎస్ రద్దు చేయాలని, పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేస్తూ గురువారం ఉపాధ్యాయులు అందరూ స్వచ్ఛందంగా నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరయ్యారు. జిల్లా కలెక్టరేట్ ముందు నిరసన ప్రదర్శన చేసి కలెక్టరేట్ ఏవోకు మెమోరాండం అందజేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ నాయకులు మాట్లాడుతూ ప్రతి పాఠశాలలో భోజన విరామ సమయంలో నిరసన ప్రదర్శన నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ మెదక్ జిల్లా నాయకులు కె. పద్మారావు, రవీందర్‌రెడినడ, భీమ్లా నాయక్, కవిత, సంగయ్య, వెంకట్ రామిరెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, యాదగిరి, సురేందర్, పోచయ్య, నాగరాజు, యాదగిరి, షాకీర్ అలీ, ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఐఐటిలో విద్యార్థి రాహుల్ ఆత్మహత్య

**కంది, సెప్టెంబరు 1, ప్రభాతవార్త:**
ఉన్నత విద్యను అందుకుంటున్న విద్యార్థి ఆత్మహత్య చేసుకున్న సంఘటన సంగారెడ్డి జిల్లా మండల కేంద్రమైన కందిలోని ఐఐటి హైద్రాబాద్‌లో చోటు చేసుకుంది. రూరల్ ఎస్ఐ శ్రీనివాస్‌రెడ్డి కథనం ప్రకారం ఇందుకు సంబంధించి పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. కర్నూల్ జిల్లానంద్యాల ప్రాంతానికి చెందిన రాహుల్ బింగుమ్మ (24) ఐఐటీ హైద్రాబాద్‌లో ఎంటెక్ ద్వితీయ సంవత్సరంలో విద్యను ఆర్జిస్తున్నాడు. రాష్ట్ర ప్రజలందరూ తొలిపూజలందుకునే పార్వతీ తనయుడు వినాయకుడి చవతి పర్వదినాన్ని పురస్కరించుకుని బుధవారం సంబరాల్లో తేలిఆడుతుండగా విద్యార్థి ఆత్మహత్యతో కళాశాల మూగబోయింది. క్యాంపస్‌లోని తన గదిలో ఉరిపెట్టుకుని ఆత్మహత్య చేసుకున్నాడన్నారు. విద్యార్థి మృతి విషయాన్ని కుటుంబ సభ్యులకు సమాచారం అందించినట్లు, మృతికి గల కారణాలు తెలియరాలేదు.



అదనపు కలెక్టర్‌కు వినతిపత్రం అందిస్తున్న పిఆర్‌టియు నాయకులు

# పాత పెన్షన్ పునరుద్ధరణ కోసం పిఆర్‌టియు పోరాటం

## సంఘం జిల్లా అధ్యక్షులు శశిధర్ శర్మ

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** ప్రభుత్వం నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్దరించాలని..సిపిఎస్ పూర్తిగా రద్దు చేసే వరకు పిఆర్‌టియు రాజీలేని పోరాటాలు చేస్తుందని అ సంఘం జిల్లా అధ్యక్షులు అదరాసుపల్లి శశిధర్ శర్మ, ప్రధాన కార్యదర్శి పంతం వెంకటరాజంలు అన్నారు. పెన్షన్ విద్రోహ దినం సందర్భంగా గురువారం పిఆర్‌టియు జిల్లా శాఖ అధ్వర్యంలో సీపీఎస్‌కు వ్యతిరేఖంగా జిల్లాలోని అన్ని మండల తహశీల్దార్ కార్యాలయాల ఎదుట మధ్యాహ్న భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జిలతో నిరసనలు వ్యక్తం చేసి పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాలను అందజేశార. జిల్లా పిఆర్‌టియుశాఖ అధ్వర్యంలో కలెక్టరేట్‌లో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్రీనివాస్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయుల, ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి పిఆర్‌టియు నిరంతరం పోరాడుతుందన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు లక్ష్మారెడ్డి, సురేందర్‌రెడ్డి, రామచంద్రారెడ్డి, రాజిరెడ్డి, బొల్లం శ్రీనివాస్, వెంకటేష్, రామకృష్ణారెడ్డి, త్యాగరాజు, సంధాని తదితరులు పాల్గొన్నారు.

# బయ్యార్ల స్థలాలపై రియల్టర్ల నజర్

## ఒక టీచర్, అధికారపార్టీ నేతల దందా
## బాధితుడి ఫిర్యాదుతో ఆరుగురిపై కేసు

**హుస్నాబాద్,సెప్టెంబరు 1, ప్రభాతవార్త :** ప్రభుత్వ భూములను కబ్జా చేసే రియల్టర్లు ఇప్పుడు ప్రైవేట్ వ్యక్తులు కొనుగోలు చేసి తమ అవసరాలకు అనుగుణంగా విక్రయించానుకున్నా అలా చేసేందుకు వీలు లేకుండా కబ్జాకోరులు ఆ భూముల్లో పాగా వేసేందుకు నజర్ పెడుతునా న్నరు. చేసేది ఒక పక్క ప్రభుత్వ ఉపాధ్యాయులైన వీరు వారి వృత్తికి ద్రోహం తలపెట్టేలా తమ ప్రవృత్తిని చాటుకుంటున్నారు. ఇలాంటి సంఘటనే హుస్నాబాద్ మండలంలోని పోతారం(ఎస్)గ్రామంలో చోటుచేసుకుంది. బాధితుని ఫిర్యాదు మేరకు సదరు ఉపాధ్యాయునితో పాటు అతనికి సహకరించిన మరి కొందరిపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తును చేస్తున్నారు. వివరాలు ఇలా ఉన్నాయి. గత పన్నెండేళ్ళ క్రతం హుస్నాబాద్ మండలం పోతారం(ఎస్)గ్రామ శివారులోని సర్వేనెంబర్ 488లో గల 0.24 గుంటల భూమని కొనుగోలును 2012లో కొనుగోలు చేసి రిజిష్టర్ చేసుకుని ఇందుకు సంబంధించి పట్టాను సైతం మార్పిడి చేసుకుని కబ్జాలో హక్కుదారినిగా ఉండగా ఇటీవల ఆగస్టు 26 2022 రోజున మండలంలోని నాగారం గ్రామానికి చెందిన కరీంనగర్‌లో నివాసముంటున్న పంది సంపత్ అనే ఉపాధ్యాయులు తనతో పాటు మరికొందరిని తన భూమి వద్దకు వచ్చి అక్కడ గ్రామదేవత వెలిసినట్లుగా చిత్రీకరించడంతో పాటు తమ ఇష్టారీతిన తమను దుర్భాషలాడుతూ వేదిస్తున్న తీరుపై కరీంనగర్‌లోని చైతన్యపురికి చెందిన మాడ నాగరాజు ఆవేదన చెందుతూ హుస్నాబాద్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా విచారణ జరిపిఇన ఎస్ఐ సజ్జనపు శ్రీధర్ ప్రభుత్వ ఉపాధ్యాయులైన పంది సంపత్‌తో పాటు మరో ఆరుగురిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శ్రీధర్ వెల్లడించారు. వివరాలు ఇలా ఉన్నాయి.కరీంనగర్‌కు చెందిన మాడ నాగరాజు అనే వ్యాపారి గత2012లో కొనుగోలు చేసిన భూమిపై రియల్టర్లు, మధ్యదళారీలు నజర్ వేస వేదిస్తున్న కారణంగా హుస్నాబాద్ న్యాయస్థానాన్ని ఆశ్రయించి ఇంజిక్షన్ ఆర్డర్‌ను సైతం పొందినట్లు నాగరాజు చెప్పారు.తాను 2012లో పోతారం(ఎస్) గ్రామానికి చెందిన ఆలేటి మల్లవ్వ అలియాస్ మణెమ్మ నుండి వ్యవసాయభూమిని కొనుగోలు చేసినట్లు ప్రస్తుతం గృహనవాసాకు యోగ్యంగా ఈ స్థలాన్ని మార్పిడి చేసుకుని కొనసాగుతున్నానని ఈ నేపథ్యంలో పంది సంపత్ అనే ఉపాధ్యాయులు తాను సైతం 488లోని ఒక సర్వేనెంబర్‌లో 4లక్షల 40 వేల రూపాయలకు వ్యవసాయభూమిని కొనుగోలు చేసి పక్కనే గల తన భూమిపై నజర్ వేసి బ్బందులకు గురి చేస్తున్నాడని పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.ఇదిలా ఉండగా పంది సంపత్ అనే ఉపాధ్యాయులు ఆక్కడి భూముని వ్యవసాయయోగ్యమైనదిగా చూపుతూ వ్యవసాయేతర భూమిగా తప్పుగా విక్రయాలకు పాలపడుతూ మోసం చేస్తున్నారని మాడ నాగరాజు వివరించారు.గత ఆగస్టులో నాగారం గ్రామానికి చెందిన పంది సంపత్ అనే ఉపాధ్యాయులు తనతో పాటుగా హుస్నాబాద్‌కు చెందిన మేకల వీరన్నయాదవ్,ముడికె మల్లయ్య,బత్తుల చంద్రమౌళి,నాగారం గ్రామానికి చెందిన గడ్డి శ్రీనివాస్‌లు అక్రమంగా తన భూమిలోనికి ప్రవేశించి తమను దుర్భాషలాడటమే కాకుండా ఇక్కడ ఒక గ్రామ దేవతను ప్రతిష్టించి వేధస్తున్నారని నాగరాజు వాపోయారు.దే పోతారం(ఎస్) గ్రామంలోని వ్యవసాయభూమని పంది సంనత్ అనే ఉపాధ్యాయులు ఆలేటి వసంత అనే వ్యక్తి నుండి కొనుగోలు చేశారని ఇపుడు పెరుగుతన్న పట్టణ అవసరాలకు అనుగుణంగా వస్తున్న డమాండ్‌కు అనుగుణంగా తన భూమని కాజేసి భూమిని స్వాధీనం చేసుకునే కుట్రలో భాగంగానే ఈ చర్యలకు పాల్పడుతున్నట్లు అవగతమౌతోందని అర్తమవుతోందని అందుకే తాను తనకు జరుగుతున్న అన్యాయంపై న్యాయం చేయాల్సందిగా పోలీసులను ఆశ్రయంచినట్లు నాగరాజు చెప్పారు. ఈ విషయంపై హుస్నాబాద్ ఎస్ఐ సజ్జనపు శ్రీదర్‌ను వివరాలకై సంప్రదించగా నాగరాజు ఫిర్యాదు మేరకు పంది సంపత్‌తో పాటు మేకల వీరన్నయాదవ్,ముడికె మల్లయ్య,గడ్డి శ్రీనివాస్, బత్తుల చంద్రమౌళలపై కేసు నమోదు చేయడం జరిగిందని ఇందుకు సంబంధించిన దర్యాప్తును కొనసాగిస్తున్నామని ఎస్ఐ శ్రీధర్ వివరించారు.



పోతారం(ఎస్)లోని భూమిపై రియల్టర్ల నజర్‌కు సంబంధించిన దృశ్యం

# విద్యార్థి మృతి పట్ల సంఘాల ఆందోళన



ఆసుపత్రి వద్ద ఆందోళన వ్యక్తం చేస్తున్న ఆయా సంఘాల నాయకులు

**సంగారెడ్డి, సెప్టెంబరు 1, ప్రభాతవార్త:** సంగారెడ్డి జిల్లా మునిపల్లి మండలంలోని లింగంపల్లి గురుకుల పాఠశాల విద్యార్థి కరెంటు షాట్‌తో మృతి చెందడంతో బహుజన సమాజ్ పార్టీ నాయకులు, పిడిఎస్‌యు విద్యార్థి సంఘాల నాయకులు ఆందోళన దిగిన సంఘటన పట్టణంలోని ఏరియా ఆసుపత్రి ఆవరణలో చోటు చేసుకుంది. వినాయక నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని పాపన్నపేట మండలంలోని మల్లంపేట గ్రామానికి చెందిన సాయి కిరణ్‌గౌడ్ గురుకుల పాఠశాలలో 10వతరగతిలో విద్యను ఆర్జిస్తున్నాడు. బుధవారం పాఠశాలలో వినాయకుడిని ప్రతిష్ఠించుకునే క్రమంలో సాయి కిరణ్ గౌడ్ విద్యుత్ షాక్‌క గురై మృతి చెందాడు. పాఠశాల ప్రిన్సిపల్ నిర్లక్ష్యం మూలంగానే సాయి కిరణ్‌గౌడ్ మృతి చెందాడని, ప్రిన్సిపాల్‌ను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థి కుటుంబానికి 50 లక్షల నష్టపరిహారం అందించి, ఇంట్లో ఒకరికి ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు. ఆసుపత్రి ఆవరణలో ఆందోళన కొనసాగుతోందన్న విషయం తెలుసుకున్న పట్టణ ఎస్ఐ శ్రీకాంత్ తన సిబ్బందితో ఆసుపత్రికి చేరుకుని ఆందోళనకారులను అదుపులోకి తీసుకుని ఠాణాకు తరలించారు. అందోల్ బిఎస్‌పి నియోజకవర్గ నాయకులు మోహన్, జహీరాబాద్ నాయకులు పద్మారావు, పిడిఎస్ జిల్లా అధ్యక్షులు సురేష్‌లు ఉన్నారు.

# రోడ్డు మరమ్మత్తుల అవకతవకలపై ఆరోపణ

## వాడి వేడిగా సర్వ సభ్య సమావేశం
## సమావేశాన్ని బైకాట్ చేసిన ఎంపీటీసీలు

**నిజాంపేట, సెప్టెంబర్1 ప్రభాతవార్త:** రోడ్డు మరమ్మత్తుల నేపథ్యంలో ఎంపీపీ అవకతవకలకు పాల్పడ్డారని ఆరోపిస్తూ ఎంపీటీసీలు సర్వ సభ్య సమావేశాన్ని బైకాట్ చేసిన సంఘటన నిజాంపేటలో చోటుచేసుకుంది. ఈ మేరకు మండల కేంద్రంలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో గురువారం ఎంపీపీ దేశెట్టి సిద్ధిరాములు అధ్యక్షతన ఆయా శాఖల అధికారులతో సర్వ సభ్య సమావేశం నిర్వహించగా కొద్దిసేపటికే చర్చ సమయంలోనే ఎంపీటీసీలు నిజాంపేట నుండి నస్కల్ రోడ్డు మరమ్మత్తుల అంశం లేవనెత్తారు. ఈ క్రమంలో అధికారులు, ఎంపీపీ పొంతనలేని సమాధానం చెప్పడంతో అసంతృప్తికి గురైన ఎంపీటీసీలు సర్వ సభ్య సమావేశం నుండి బయటకు వచ్చారు. ఈ సందర్భంగా ఎంపీటీసీలు మాట్లాడుతూ నిజాంపేట నుంచి నస్కల్ రోడ్డు మరమ్మత్తులకు ఎమ్మెల్యే పద్మా దేవేందర్‌రెడ్డి సొంత డబ్బులతో మరమ్మత్తులు చేయించగా అట్టి మరమ్మత్తులపై ఎలాంటి తీర్మాణం లేకుండా 1 లక్షా 30 వేల రూపాయలు డబ్బులు తీసుకోవడం జరిగిందని, ఈ అవకతవకలపై స్థానిక ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి, జిల్లా పాలనాధికారి దృష్టికి తీసుకెళ్లామని తెలిపారు. అదేవిధంగా ప్రభుత్వ కార్యక్రమాలలో ఎంపీటీసీలకు సముచిత స్థానం దక్కడం లేదని, ఈ విషయాలపై సమావేశాన్ని బైకాట్ చేయడం జరిగిందన్నారు. మండలానికి ఎన్ని నిధులు వచ్చాయి, ఏయే పనులు చేశారు, వాటిపై రికార్డులు ఇవ్వమని అడగగా రేపు మాపు అంటూ దాటవేశారని ఈ రోజు సభ దృష్టికి తీసుకువస్తే పొంతన లేకుండా సమాధానం ఇవ్వడం జరిగిందని తెలిపారు. దానికి తోడు సర్వ సభ్య సమావేశంలో కనీసం ఎంపీటీసీలకు గౌరవం ఇవ్వకుండా అగౌరవ పరిచినందుకు, నిధుల దుర్వినియోగంపై తగు విచారణ చేపట్టాలని మండల ఎంపీటీసీలు ఎంపీడీవో వెంకటలక్ష్మికి వినతిపత్రం అందజేశారు. ఈ సమావేశంలో ఎంపీపీ దేశెట్టి సిద్ధిరాములు, ఎంపీడీవో వెంకటలక్ష్మి, డిప్యూటీ తహశీల్దార్ గంగా ప్రసాద్, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు అమర్‌సేనారెడ్డి, నర్సింహారెడ్డి, చంద్రవర్ధిని, పంగ కవిత, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు నంద్యాల బాల్‌రెడ్డి, రాజిరెడ్డి, సురేష్, లహరిరెడ్డి, లలిత, కుమ్మరి బాలలక్ష్మి, వ్యవసాయ అధికారి సతీష్, మిషన్ భగీరథ ఏఈ భిక్షపతి, పశు వైద్యాధికారి సుధాకర్, విద్యాధికారి నీలకంఠం, ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



సర్వ సభ్య సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీటీసీలు



కబ్జా స్థలాన్ని పరిశీలిస్తున్న అధికారులు, ప్రజల దృశ్యం

# రెండు గ్రామాల మధ్య అక్రమార్కుల అరాచకం

## నకిలీ పత్రాలతో అమ్మేందుకు యత్నం

**పటాన్‌చెరువు, సెప్టెంబరు 1, ప్రభాతవార్త:** అక్రమార్కుల తెలివితేటలు మితిమీరిపోతున్నాయి. రెండు గ్రామాల మధ్య వివాదాస్పదంగా ఉన్న భూమిని అక్రమార్కులు నకిలీ పత్రాలు సృష్టించి అమ్ముకునేందుకు యత్నించగా తండా వాసులు అడ్డుకున్న సంఘటనకు సంభందించి పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. దుండిగల్, గడ్డపోతారం గ్రామాల సరిహద్దులో కొంత వివాదాస్పద భూమి ఉంది. అట్టి భూమిని ఆక్రమించుకునేందుకు డబ్బా పెట్టేపెట్టి అక్రమానికి శ్రీకారం చుట్టాడు. అక్రమంగా భూమిని కబ్జా చేయడంతో ఆగిపోకుండా సదరు భూమి నకిలీ పత్రాలు సృష్టించి విక్రయించుకునేందుకు యత్నించగా ప్రజలు అడ్డుకుని దుండిగల్ తహసీల్దార్‌కు ఫిర్యాదు చేశారు. విచారణ చేపట్టిన రెవిన్యూ ఇన్స్‌పెక్టర్ శ్రీలక్ష్మి గడ్డపోతారం సర్పంచ్ తనయుడు సాయిచరణ్ భూమిని అమ్మినట్లు అక్రమార్కులు తెలుపగా ఆర్ఐ శ్రీలక్ష్మి సర్పంచ్ తనయుడికి స్పందించకపోవడంతో కబ్జాదారులు అక్కడి నుంచి వెళ్లిపోయారు. అక్రమార్కులపై కఠిన చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ భూమి కబ్జాకోరుల నుంచి కాపాడాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# కర్ణాటకలో మాజీ మంత్రి పూజలు

**సంగారెడ్డి, సెప్టెంబరు 1, ప్రభాతవార్త:** మాజీ మంత్రి, టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ జెట్టి గీతారెడ్డి కర్ణాటకలోని ఘణగాపూర్, గుల్బర్గాలలో ప్రత్యేక పూజలు, ప్రార్థలు చేశారు. గురువారం ఉదయం గీతారెడ్డి ఘాణగా పూర్‌లో స్వయంభూవుగా వెలిసిన దత్తాత్రేయ స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అక్కడి నుంచి గుల్బర్గాలోని కాజాబందె నవాజ్ దర్గాను దర్శించుకున్నారు. దార్గకు దట్టీని సమర్పించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. గీతారెడ్డి వెంట పట్టణ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కండెం నర్సింలు, నరసింహారెడ్డి, ఎంపిపి అధ్యక్షులు గిరిధ ర్‌రెడ్డి, జడ్పీటిసి, ఎంపిటిసి సభ్యులు, ఆయా గ్రామాల సర్పంచులు, నాయకులు ఉన్నారు.



దత్తాత్రేయుడిని దర్శించుకుంటున్న గీతారెడ్డి

# డబ్బు ఆశతోనే వృద్ధదంపతుల హత్య

## వారం రోజుల్లో కేసును ఛేదించిన పోలీసులు : జిల్లా ఎస్పీ రోహిణి ప్రియదర్శిని



నిందితులను చూపుతూ వివరాలను వెల్లడిస్తున్న ఎస్పీ రోహిణి ప్రియదర్శిని

**మెదక్ అర్బన్, సెప్టెంబర్2 ప్రభాతవార్త:** మెదక్ పట్టణంలోని ఏఆర్ హెడ్ క్వార్టర్స్‌లో గురువారం జిల్లా ఎస్పీ రోహిణి ప్రియదర్శిని కొల్చారం పోలీస్ స్టేషన్ పరిధిలోని పైతర గ్రామంలో జరిగిన జంట హత్యల వివరాలను తెలియజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ రోహిణి ప్రియదర్శిని మాట్లాడుతూ కొల్చారం పోలీస్ స్టేషన్ పరిధిలోని పైతర గ్రామంలో తమ తల్లిని, తంనరడిని ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు పదునైన ఆయుధాలతో కొట్టి చంపివేసి నగలు, డబ్బులు ఎత్తుకెళ్లారని ఫిర్యాదు అందుకున్న వెంటనే కేసు నమోదు చేసి ఇన్వెస్టిగేషన్ ప్రారంభించామని, నిందితులను పట్టుకోవడానికి, ఈ కేసును చేధించడానికి మెదక్ డీఎస్పి సైదులు ఆధ్వర్యంలో 5 ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గ్రామంలోని, చుట్టు ప్రక్కల ప్రాంతాల వ్యక్తులను విచారించడం జరిగిందని, ఒక్కక్కరినీ విచారించడం వల్ల అందులో ముగ్గురిపై అనుమానం కలిగిందని, వారిని విచారించగా అట్టి నేరాన్ని తామే చేశామని ఒప్పుకున్నారని తెలిపారని, వారి వివరాలు కొల్చారం మండల పరిధిలోని పైతర గ్రామానికి చెందిన ఏ1 ఎర్రం శేఖర్, ఏ2 మిద్దె యాదయ్య, ఏ3 పుట్టి జగన్‌లుగా తెలిపారు. అన్ని కోణాల్లో అట్టి హత్య నేరాన్ని వివరిస్తూ నిందితులు మద్యం సేవించడం, పత్తాలు ఆడటం వంటి వాటికి అలవాటు పడి హత్య చేయడం ద్వారా తప్పుడు మార్గంలో సులభంగా డబ్బులు సంపాదించవచ్చని ప్రాణాళిక వేశారని, లక్ష్మారెడ్డి, అతని భార్య లక్ష్మమ్మ వద్ద చాలా డబ్బులు ఉన్నాయనే విషయాన్ని తెలుసుకుని ముగ్గురూ కలిసి మద్యం సేవించి వారి వద్ద నుండి డబ్బులు తీసుకునఇ హత్య చేయాలనే ఉద్దేశంతో పథకం వేశారని తెలపిఆరు. 23-02-2022న రాత్రి లక్ష్మారెడ్డి ఇంటికి వెళ్లి తాము వచ్చామని పిలువగా లక్ష్మారెడ్డి తలుపులు తీయగాఅతనిని చంపేసి తరువాత అతని భార్యను కూడా చంపివేసి బంగారు పుస్తెల తాడు, బంగారు ఇయర్ టాప్స్, అల్మారాలోని నికర నగదు రూ. 30,000 అపహరించి పారిపోయినట్లు వివరించారు. ఆ తరువాత హత్యకు వాడిన కత్తులు, గొడ్డలిని గోనె సంచి వేసి బావిలో పడేశారని అన్నారు. ఈ కేసు జరిగిన వారం రోజుల్లోనే నిందితులను పట్టుకున్నామని, ఈ కేసు చేదనలో కృషి చేసిన సిబ్బందిని క్యాష్ రివార్డుతో అభినందించినట్లు తెలిపారు. మెదక్ డీఎస్పి సైదులు, మెదక్ రూరల్ సీఐ విజయ్, నర్సాపూర్ సీఐ షేక్ లాల్ మదర్‌లతో పాటు 31 మందికి క్యాష్ రివార్డులను అందజేశారు. రెండు తులాల బంగారు పుస్తెల తాడు, ఒక బంగారు చెవి టాప్, నికర నగదు రూ.4,050, బంగారు ఒక చేయి వంకు, రెండు ఇత్తడి దీపాలు, ఒక నల్ల పూసల దండను రికవరీ చేశామన్నారు.

# నెలాఖరువరకు జిల్లాలో పోలీసు యాక్టు

## -జిల్లా ఎస్పీ యం రమణకుమార్

**సంగారెడ్డి టౌన్, సెప్టెంబరు 1, ప్రభాతవార్త:** సెప్టెంబరు 1వ తారీకు నుంచి 30వ తేదీ వరకు జిల్లాలోని ఆయా గ్రామాల్లో 30, 30(ఎ) పోలీసు యాక్ట్-1861 అమలులు ఉంటుందని జిల్లా ఎస్పీ యం రమణకుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నెల రోజుల పాటు పోలీసు అధికారుల అనుమతులు లేకుండా ధర్నాలు, రాస్తా రోకోలు, నిరసనలు, ర్యాలీలు, బహిరంగ సమావేశాలు నిర్వహించరాదని పేర్కొన్నారు. ప్రజా ధనానికి నష్ట కల్గించే వారిపై, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఎస్పీ హెచ్చరించారు. ప్రజలు, ప్రజాప్రతినిధులు, సంఘాల బాధ్యులు పోలీసులకు సహకించి శాంతి భద్రలకు సహకరించాలని ఎస్పీ రమణకుమార్ సూచించారు.

# నిరుపేదల సమక్షేమమే టిఆర్ఎస్ ధ్యేయం

## -ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి

**పటాన్‌చెరువు, సెప్టెంబరు 1, ప్రభాతవార్త:** నిరుపేదల సంక్షేమమే లక్ష్యంగా టిఆర్ఎస్ ప్రభుత్వం పాలన సాగిస్తోందని పటాన్‌చెరువు శాసన సభ్యులు గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. గురువారం మున్సిపల్ పాత కార్యాలయంలో బొల్లారంలోని కళ్యాణలక్ష్మి, షాధీముబారక్ లబ్దిదారులకు చెక్కులను పంపిణి చేశారు. తహసీల్దార్ దశరథ్, మున్సిపల్ చైర్మన్ రోజాబాల్‌రెడ్డి, టిఆర్ఎస్ నాయకులు, మున్సిపల్ కౌన్సిలర్ వి చంద్రారెడ్డి, గోపాలమ్మ, జయమ్మ, రాధా, చంద్రయ్య, బొల్లారం కమీషనర్ రాజేంద్రకుమార్ పాల్గొన్నారు.

# వినాయక నిమజ్జనానికి పకడ్బందీ ఏర్పాట్లు

## మున్సిపల్ కమిషనర్ రవీందర్‌రెడ్డి



వినాయక నిమజ్జనం కోసం ఏర్పాట్లను పరిశీలిస్తున్న రవీందర్‌రెడ్డి

**సిద్దిపేట అర్బన్, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త:** వినాయక నవరాత్రోత్సవాలలో భాగంగా మున్సిపల్ కమీషనర్ రవీందర్‌రెడ్డి గురువారం పట్టణంలోని కోమటిచెరువు బైపాస్ రోడ్డు వైపునలో నిమజ్జనం కోసం ఏర్పాట్లను పరిశీలించారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ వినాయక నిమజ్జనం కోసం పకడ్బంధీగా ఏర్పాట్లు చేయాలని అధికారులను అదేశించారు. నిమజ్జన సమయంలో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బారీ కేట్లు, లైటింగ్,క్రేన్‌లు, గజ ఈత గాళ్లను, మొబైల్ టాయిలెట్లు, సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ఏఈ మహేష్‌ను అదేశించారు. విగ్రహాలను మున్సిపల్ అధికారులు నియమించిన గత ఈతగాళ్ల ద్వారానే నిమజ్జనంకు ఇవ్వాలన్నారు. అయన వెంట నాగరాజు, గోపయ్య, సతీష్ తదితరులు ఉన్నారు.

# మున్సిపాలిటీ అభివృద్ధికి రూ.110 కోట్లు

## మంత్రి హరీష్ రావు



ఆసరా పింఛన్ల ధృవప్రతాలు అందజేస్తున్న దృశ్యం

**సంగారెడ్డి, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త:** మున్సిపాలిటీలో వివిధ పథకాల క్రింద మంజూరైన రూ.110కోట్ల నిధులతో వివిధ అభివృద్ధి పనులు జరుగుతున్నాయని రాష్ట్ర వైద్య ఆరోగ్య, ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు పేర్కొన్నారు. గురువారం సదాశివపేట పట్టణంలో 45కోట్ల నిధులతో నిర్మించిన మిషన్ భగీరథ పథకం ఇంటింటికి తాగునీరు సరఫరా ప్రారంభం. 6.5కోట్లతో చేపట్టనున్న సిద్దాపూర్ రోడ్డు నిర్మాణ పనులకు 8వ వార్డులో 16లక్షలతొ నిర్మించనున్న మహిళ భవన నిర్మాణానికి మంత్రి హరీష్‌రావు ముఖ్యఅతిథిగా హజరై శంఖుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు చింతాప్రభాకర్, జడ్పి చైర్మన్ మంజుశ్రీ, జిల్లా అదనపు కలెక్టర్ వీరారెడ్డి, డిఆర్‌డిఎ పీడీ శ్రీనివాస్‌రావు, డిసిఎంఎస్ చైర్మన్ శివకుమార్, మున్సిపల్ చైర్మన్ పిల్లోడి జయమ్మ, వైస్ చైర్మన్ చింతాగోపాల్, రూరల్ బ్యాంక్ చైర్మన్ రత్నాకర్‌రెడ్డి, ఎంపిపి యాదమ్మ, మున్సిపల్ కమీషనర్ కృష్ణారెడ్డి, ఎంపిడివో పూజ, కౌన్సిలర్లు ఆకుల శివకుమార్, విశ్వనాథం, విద్యాసాగర్‌రెడ్డి, ప్రకాష్, మహేశ్వరి, రేణుక శ్రీనివాస్, సర్పంచులు లక్ష్మారెడ్డి, శ్రీహరి, రాజు, శ్రీనివాస్, ఎంపిటిసి సత్యనారాయణ, టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు చీల మల్లన్న, ప్రధాన కార్యదర్శి వీరేశం పాల్గొన్నారు.

### దేశంలో రూ.2016 పెన్షన్ ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ

**సంగారెడ్డి బ్యూరో, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త:** భారతదేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం 2016 రూపాయల పెన్షన్ ఇవ్వడం లేదు. తెలంగాణలో అది సీఎం కేసీఆర్ మాత్రమే 2016 పెన్షన్ ఇస్తున్నారన్నారు. గతాన్ని మన గుర్తు చేసుకోవాలన్నారు. టీడీపీ హయాంలో 75 రూపాలయలు ఇచ్చేవారని, కొత్తపెన్షన్ అడిగితే ఊళ్లో ఎవరన్నా చనిపోతే ఆ పెన్షన్ మీకు ఇస్తామని చెప్పేవారు. కాంగ్రెస్ హాయంలో 200 రూపాయల పెన్షన్ మాత్రమేనని, కాని తెలంగాణ వచ్చాక సీఎం కేసీఆర్ అధికారం ఇస్తే 200 పెన్షన్‌లను వేయి రూపాయలు చేస్తామన్నారు. టీఆర్ఎస్ అధికారంలోకి రాగానే వేయి రూపాయలు చేస్తామని కేసీఆర్ చేప్పిన మాట తప్పకుండా వేయి రూపాయల పెన్షన్‌ను 2016 నుండి పెంచారని గుర్తుచేశారు. సంగారెడ్డికి 50 కిలోమీటర్ల దూరంఓలో ఉన్న బీదర్ కార్ణటకలో బీజేపీ ప్రభుత్వం కదా అక్కడ ఉన్నది. డబుల్ ఇంజన్ ప్రభుత్వం. ఢిల్లీలో, కర్ణాటకలో బీజేపీనే కదా. అక్కడ ఇచ్చే పెన్షన్ కేవలం 600 రూ. మాత్రమే. 57 ఏళ్లకే పెన్షన్ ఇస్తామని సీఎం కేసీఆర్ చెప్పారన్నారు. ఇప్పుడు గ్రూప్-2, గ్రూప్-3, ఉద్యోగాల భర్తీకి అనుమతులిచ్చి మన్నారు. రాబోయే 2-3 రోజుల్లో 9 వేల గ్రూప్-4 ఉద్యోగాలకు అనుమతి ఇస్తున్నామన్నారు. 91 వేల ఉద్యోగాల భర్తీ ప్రక్రియ జరుగుతోందని, 52 వేల ఉద్యోగాల భర్తీకి అనుమతులిచ్చిమని, రాబోయే కొద్ది రోజు ల్లోనే మిగతా 28 వేల ఉద్యోగల భర్తీకి అనుమతులు, అందులో డీఎస్సీ, గ్రూప్-4 ఉద్యోగాలు ఉంటాయని, వందకు వందశాతం ఉద్యోగాలు భర్తీ చేస్తామని, లక్షా 30 వేల ఉద్యోగాలు ఇచ్చినం, 11 వేల కాంట్రాక్ట్ పోస్టులు భర్తీ చేస్తామని, మరో 80 వేల ఉద్యోగాల భర్తీ ప్రక్రియ కొనసాగుతోందని, మొత్తం మీద 2 లక్షల 10 ఉద్యోగాలు ఇస్తున్నామని మంత్రి తెలిపారు.


బంద్‌లో పాల్గొన్న విహెచ్‌పి కార్యకర్తలు

## విహెచ్‌పి బంద్ విజయవంతం

**స్వచ్ఛందంగా దుకాణాలు మూసివేసి మద్దతు తెలిపిన వ్యాపారస్థులు**

**రామాయంపేట మున్సిపాలిటీ, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త :** రామాయంపేట మున్సిపాలిటీలో విశ్వహిందూ పరిషత్, బజరంగ్‌దళ్ ఇచ్చిన పిలుపు మేరకు గురువారం పట్టణ బంద్ విజయవంతమైంది. ఉదయం నుండే వ్యాపార సంస్థలు, హోటళ్లు, విద్యా సంస్థలు స్వచ్ఛందంగా మూసివేసి బంద్‌లో పాల్గొన్నారు.రాష్ట్రప్రభుత్వం అవలంభిస్తున్న హిందూ వ్యతిరేక కార్యకలాపాలకు నిరసనగా బంద్ నిర్వహించడం జరిగిందని విహెచ్‌పి జిల్లా అధ్యక్షుడు పబ్బ సత్యనారాయణ, విభాగ్ సంఘటనా కార్యదర్శి పుట్టి మల్లేశం పేర్కొన్నారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ బంద్‌లో వాణిజ్య, వ్యాపార, విద్యాసంస్థలు స్వచ్ఛందంగా పాల్గొన్నాయన్నారు. ప్రభుత్వం హిందూ వ్యతిరేక శక్తులను అరికట్టడంలో విఫలమైందన్నారు. బంద్‌లో విహెచ్‌పి పట్టణ సంయోజక్ మాణిక్‌ప్రభు, ప్రఖండ గోరక్షా ప్రముఖ్ సురేష్, ప్రఖండ తత్సంగ్ ప్రముఖ్ పోచమ్మల సురేష్, బిజెపి దయానందరెడ్డి, నవాత్ రాజేంద్రప్రసాద్, పట్టణ కార్యదర్శి నరేందర్‌చారి, రేవెల్లి వినయ్‌సగర, చింతల శేఖర్, అవినాష్‌రెడ్డి, విహెచ్‌పి పట్టణ కార్యదర్శి బీర నర్సింలు, విహెచ్‌పి, బజరంగ్‌దళ్ కార్యకర్తలు సతీష్‌రావు, నాగరాజ్‌గౌడ్, బండి గిరి తదితరులు పాల్గొన్నారు.

### వ్యాపార వాణిజ్య సంస్థల స్వచ్ఛంద బంద్


మెదక్ పట్టణంలో బంద్ నిర్వహిస్తున్న దృశ్యం

**మెదక్ మున్సిపాలిటీ, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వ హిందూ వ్యతిరేక విధానాలను అవలంభించడాన్ని నిరసిస్తూ, ఎమ్మెల్యే రాజాసింగ్‌పై పీడీయాక్ట్ ఎత్తివేయాలని మెదక్ పట్టణంలో గురువారం విశ్వ హిందూ పరిషత్ ఆధ్వర్యంలో స్వచ్ఛంద బంద్‌కు పిలుపునివ్వడం జరిగింది. బంద్‌లో వ్యాపార వాణిజ్య సంస్థలు స్వచ్ఛందంగా బంద్ చేయడం జరిగింది. బంద్‌లో విశ్వహిందూ పరిషత్ మెదక్ విభాగ్ ప్రచార ప్రముఖ్ అప్పల సునీల్, జిల్లా కార్యదర్శులు చెన్న రామ్‌చందర్, పట్టణ అధ్యక్షులు ఆరెళ్ల అరవింద్, భజరంగ్‌దళ్ సహ సంయోజక్ మహేష్, వరుణ్, సాయి, సతీష్, రామ్‌చరణ్ యాదవ్, నాయిని ప్రసాద్, రూపేష్, గోదల మల్లేశం, ఉదయ్ కిరణ్, నాగేందర్, బక్కుల నాగరాజు, కందెల సుధాకర్, ఎంఎల్ఎన్ రెడ్డి, మధు తదితరులు పాల్గొన్నారు.

### 'సిపిఎస్'ను రద్దుచేసి 'ఒపిఎస్'ను అమలుచేయాలి

**- పిఆర్‌టియు టిఎస్ మండల అధ్యక్షుడు ప్రవీణ్**


తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న పిఆర్‌టియు టిఎస్ నేతలు

**కొల్చారం, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త:** సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి ఓపీఎస్ విధానం అమలుచేయాలనే డిమాండ్‌తో గురువారం కొల్చారం తహసీల్దార్ చంద్రశేఖర్‌రావుకు పీఆర్టీయూ టీఎస్ మండల శాఖ విజ్ఞాపన పత్రాన్ని అందజేశారు. పీఆర్టీయూ టీఎస్ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు మండలంలోని అన్ని పాఠశాలల్లోని ఉపాధ్యాయులు విధుల్లో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మండల పీఆర్టీయూ టీఎస్ మండలశాఖ అధ్యక్షులు ప్రవీణ్, ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ, జిల్లా బాధ్యులు నారాయణరెడ్డి, నాగేందర్‌రెడ్డి, శశాంక్, ఏగోండ, విజయ్ మోహన్, తిరుమల రెడ్డి, శ్యామ్, శ్రీరామ్, నాగేందర్‌రెడ్డి, లలిత, డిప్యూటీ తహశీల్దార్ కిషోర్‌కుమార్, రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ శ్రీహరి పాల్గొన్నారు.

### పాత విధానమే ముద్దు-పిపిఎస్ వద్దు

**మెదక్, సెప్టెంబరు 1, ప్రభాతవార్త:** కంట్రీబ్యూటరీ పెన్షన్ విధా నాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్నే పునరుద్ధరించాలని ఉపాధ్యాయ సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రమైన పాపన్నపేటలో తహసీల్దార్ హరిదీప్ సింగ్‌కు ఉపాధ్యాయులు వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ రాష్ట్ర సంఘం పిలుపు మేరకు గురువారం నల్లబ్యాడ్జీలు మధ్యాహ్న భోజన విరామ సమయంలో నిరసన వ్యక్తం చేసినట్లు పేర్కొన్నారు.

### పాత పెన్షన్ అమలుకు డిమాండ్


తహసీల్దార్ రాజేశ్వర్‌రావుకు వినతి పత్రం అందిస్తున్న ఉపాధ్యాయ సంఘం నేతలు

**చిన్నశంకరంపేట, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం కంట్రిబ్యూషన్ పెన్షన్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్దరించాలని ఉపాధ్యాయ సంఘం నేతలు డిమాండ్ చేశారు. గురువారం చిన్నశంకరంపేటలో ఉపాధ్యాయ సంఘం నిర్వహించిన సమావేశంలో యూఎస్పిసి సంఘం నాయకులు రమేష్ పాల్గొని మాట్లాడారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 2004 సెప్టెంబర్ 1 తరువాత నియామకం పొందిన ఉద్యోగ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ రద్దు చేస్తూ నూతన పెన్షన్ విధానాన్ని ఏకపక్షంగా అమలు జరుపుతున్నారని తెలిపారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన కూడ నూతన పెన్షన్ విధానాన్ని అమలు చేయడంపై నిరసన వ్యక్తం చేశారు. అనంతరం తహసీల్దార్ రాజేశ్వర్‌రావుకు వినతి పత్రం అందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘం నేతలు వేణుగోపాల్ చారి, నర్సింలు, సత్యనారాయణ, పొచయ్య, హరిబాబు, రాములు, శివప్రసాద్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### ఘనంగా వినాయక చవితి వేడుకలు

**మెదక్, సెప్టెంబరు 1, ప్రభాతవార్త:** పాపన్నపేట మండలంలో బుధవారం వినాయక నవరాత్రి ఉత్సవాలను ఘనంగా ప్రారంభించుకున్నారు. గ్రామాల్లోని ఆలయాల్లో, ప్రధాన కూడళ్ల వద్ద అందంగా ముస్తాబు చేసుకున్న వినాయక మండపాల్లో తొలిపూజలందుకునే పార్వతీ తనయుడిని ప్రతి ష్ఠించుకుని భక్తిపాటలు మారుమోగుతుండగా ప్రజలు వక్రతుండుడిని పూజించుకుంటున్నారు. తొమ్మిది రోజుల పాటు మారుమూల గ్రామాల్లో సైతం వినాయక వనరాత్రి ఉత్సవాలు కొనసాగనుండటంతో ఆయా గ్రామాల్లో పండగ వాతావరణం నెలకొంటుందని చెప్పవచ్చు. మండలంలోని ఆయా గ్రామాల్లో 175 వినాయకులను ప్రతిష్ఠించుకుని పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఎస్ఐ విజయ్‌కుమార్ తెలిపారు. మండపాలవద్ద ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని మండపాల నిర్వాహకులకు ఎస్ఐ సూచించారు.

# పేదల జీవితాలతో టిఆర్ఎస్ ఆటలు

**దసరాలోగా డబుల్‌బెడ్‌రూం ఇళ్లు కేటాయించకుంటే ఉద్యమం చేస్తాం**

**మెదక్‌పై మంత్రి హరీష్‌రావు శీతకన్ను**

**టిపిసిసి ఆర్గనైజింగ్ కార్యదర్శి మ్యాడం బాలక్రిష్ణ**


మాట్లాడుతున్న మ్యాడం బాలక్రిష్ణ

**రామాయంపేట/రామాయంపేట మున్సి పాలిటీ, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త :** రాష్ట్రంలో కొన్ని చోట్ల డబుల్‌బెడ్‌రూం ఇళ్ల పంపిణీ జరుపుతున్నా, రామాయంపేటలో మాత్రం ఇవ్వడానికి ప్రభుత్వం మీనమేషాలు లెక్కపెడుతుందని, దసరాలోగా కేటాయించకుంటే కాంగ్రెస్ పార్టీ పక్షాన మహోద్యమం చేపడతామని టీపీసీసీ ఆర్గనైజింగ్ కార్యదర్శి మ్యాడం బాలక్రిష్ణ అన్నారు. గురువారం ఆయన రామాయంపేటలో నిర్మించి పంపిణీ చేయకుండా ఉన్న డబుల్‌బెడ్‌రూం ఇళ్లను స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పేదల జీవితాలతో టీఆర్ఎస్ ప్రభుత్వం ఆటలాడుకుంటుందన్నారు. ఇక్కడ డబుల్‌బెడ్‌రూం ఇళ్ల నిర్మాణం పూర్తయ్యి ఏళ్లు గడుస్తున్నా పేదలకు కేటాయించలేదన్నారు. మంత్రి హరిష్‌రావు మెదక్ అభివృద్ధిపై చూపిస్తున్న కుట్రలతో స్థానిక ప్రజలు అన్నింటా వెనకబాటుకు గురువుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. సిద్దిపేటతో పాటు జిల్లా వ్యాప్తంగా వేలకొద్ది డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లు నిర్మించిన ప్రభుత్వం మెదక్ అసెంబ్లీ నియోజకవర్గంపై పూర్తి వివక్షపూరిత వైఖరి ప్రదర్శించిందని ఆరోపించారు. గజ్వేల్, సిద్దిపేట, సిరిసిల్ల తరహాలో మెదక్‌లోనూ పేదలకు డబుల్ బెడ్‌రూమ్‌లు నిర్మించి పారదర్శంగా పంపిణీ చేయాలని కోరారు.

మెదక్ జిల్లా కేంద్రంలో డబుల్‌బెడ్‌రూమ్‌ల పంపిణీలో గందర గోళం సృష్టించారని ఆయన దుయ్యబట్టారు. ఇండ్లు లేని పేదలకు కాకుండా అధికార పార్టీ నాయకులకు నచ్చినవారికి కేటాయించారని విమర్శించారు. అలా కాకుండా లబ్దిదారుల సమక్షంలో డ్రా తీసి ఇండ్లను కేటాయించాలని ఆయన సూచించారు. కాగా ఇండ్ల పంపిణీ విషయంలో ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి ప్రజలను అయోమయానికి గురిచేస్తుందన్నారు.

**తహసీల్దార్‌కు వినతిపత్రం...**

పట్టణంలో నిర్మించిన డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లను అర్హులైన పేదలకు కేటాయించాలనికోరుతూ టీపీసీసీ ఆర్గనైజింగ్ కార్యదర్శి మ్యాడం బాలక్రిష్ణ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నేతలు తహశీల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు. ఎలాంటి అవకతవకలకు తావివ్వకుండా పేద లబ్ధిదారుల ఎంపిక జరపాలని వారు తహసీల్దార్‌కు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి అల్లాడి వెంకటేష్, మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రొయ్యల పోచయ్య, మాజీ పట్టణ అధ్యక్షుడు దాకి స్వామి, ఓబిసి సెల్ పట్టణ అధ్యక్షుడు చింతల స్వామి, నాయకులు దోమకొండ వెంకటేష్ సగర, కుమార్ సాగర్, చాకలి వెంకటి, గొల్ల రమేష్, శ్రీకాంత్‌రెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.


చందాపూర్‌లో వరిపంటలను పరిశీలిస్తున్న జిల్లా వ్యవసాయాధికారి హేమలత

### పంట మార్పిడితోనే లాభాలు : ఆశాలత

**చిన్నశంకరంపేట,సెప్టెంబర్ 1, ప్రభాతవార్త:** రైతులు పంట మార్పిడి చేసే భూసారం పెరిగి అధిక లాభాలను ఆర్జించవచ్చని జిల్లా వ్యవసాయాధికారి ఆశాలత తెలిపారు. గురువారం మండల పరిధి చందాపూర్ గ్రామంలో వరి పంటలను ఆమె పరిశీలించి పలు సూచనలు చేశారు. ఆమె వెంట మండల వ్యవసాయ విస్తరణ అధికారులు నాగేంద్రబాబు, మౌనిక, రైతు బంధు కో-ఆర్డినేటర్ శివరాం రైతులు ఉన్నారు.

### ఆత్మ కమిటీ చైర్మన్‌ను సన్మానించిన మండల సర్పంచ్‌లు

**నర్సాపూర్, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త:**నర్సాపూర్ ఆత్మ కమిటీ చైర్మన్ గా నియామకమైన గొర్రె వెంకట్‌రెడ్డి ని గురువారం నాడు సాయికృష్ణ ఫంక్షన్ హాల్‌లో నర్సాపూర్ మండల సర్పంచ్‌లు ఘనంగా సన్మానించారు. ఈసందర్బంగా మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు ఆద్మాపూర్ సర్పంచ్ జితేందర్‌రెడ్డి, మండల సర్పంచ్‌ల ఫోరం వైస్ చైర్మన్ తుజాల్‌పూర్ సర్పంచ్ గాలి శ్రీరాములు, పెద్దచింతకుంట సర్పంచ్ గుండె శివకుమార్,చిన్నచింతకుంట సర్పంచ్ బుర్ర సురేశ్‌గౌడ్, తుల్జారాంపేట సర్పంచ్ సామ్యానాయక్, మాధాపూర్ సర్పంచ్ ఉమ్లానాయక్,ఆవంచ సర్పంచ్ కరుణాకర్, నాగులపల్లి సర్పంచ్ సేనాధిపతి లతో పాటు తదితర సర్పంచ్ లు ఆత్మ కమిటీ చైర్మన్ గొర్రె వెంకట్‌రెడ్డిని పూలమాలలతో, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ చంద్రాగౌడ్,ఎంపిపి ఉపాధ్యక్షులు వెంకటనర్సింగరావు, మండల టిఆర్ఎస్ అధ్యక్షులు బోగ చంద్రశేఖర్, టిఆర్ఎస్ జిల్లా నాయకులు అశోక్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

### నేడు మంత్రి చేతుల మీదుగా పెన్షన్‌ల పంపిణీ

**చిన్నశంకరంపేట, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త:** నేడు(శుక్రవారం) మంత్రి తన్నీరు హరిష్‌రావు చేతుల మీదుగా లబ్ధిదారులకు పెన్షన్‌లను అందించనున్నట్లు తెరాస పార్టీ మండల అధ్యక్షుడు పట్లోరి రాజు తెలిపారు. గురువారం చిన్నశంకరంపేటలోని శ్రీనివాస గార్డెన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ శుక్రవారం నాడు శ్రీనివాస గార్డెన్‌లో మధ్యాహ్నం 3 గంటలు మంత్రి హరిష్‌రావు,స్థానిక ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి చేతుల మీదుగా లబ్ధిదారులకు పెన్షన్లను అందించనున్నట్లు ఆయన తెలిపారు.

**1414 మందికి పెన్షన్ల మంజూరు : ఎంపిడివో**

మండల వ్యాప్తంగా 1636 మంది పెన్షన్‌లకు దరఖాస్తు చేసుకోగా 1414 మందికి మంజూరైనట్లు ఎంపీడీవో గణేష్‌రెడ్డి తెలిపారు. ప్రభుత్వానికి లబ్ది దారుల వివరాలు పంపామని, మిగతావారికి త్వరలో మంజూరు చేస్తారని చెప్పారు.

### ఊరూ వాడల్లో కొలువుదీరిన వినాయకుడు

**చిన్నశంకరంపేట, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త:** జై జై గణేషా..జై కొడతా గణేశా...దండాలయ్యా..ఉండ్రాలయ్యా...తదితర భక్తిగీతాలతో గ్రామాలు మార్మోగుతున్నాయి. వినాయక నవరాత్రుల మహోత్సవాలు బుధవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. మండలవ్యాప్తంగా ప్రతి గ్రామంలో, వీధి,వీధినా భక్తులు బొజ్జ గణపయ్యను కొలుదీర్చారు. వివిధ రూపాల్లో ఉన్న విఘ్నేశ్వరుడి విగ్రహాలను ప్రతిష్టించారు. మండపాల్లో సెల్పిలు దిగుతూ సందడి చేశారు. ఇంటింటా గణనాథునికి సేవలందిస్తున్నారు. లంబోదరుడికి ఇష్టమైన ఉండ్రాళ్లు, లడ్డూలను సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజలు భక్తి శ్రద్దలతో గణపతి పూజలు నిర్వహించారు. గ్రామ గ్రామాన, వాడవాడల వివిధ రూపాలలో కొలువైన గణనాథుడికి భక్తులు ఉదయం నుంచి పూజలు, ధూప,దీప, నైవేద్యాలు అందించారు. మండపాలను రంగు రంగుల విద్యుత్ దీపాల అలంకరణలతో శోభాయమానంగా తిర్చిదిద్ది ప్రత్యేక పూజలు నిర్వహించారు. వినాయక చవితి పండుగను ప్రజలు అత్యంత భక్తిశ్రద్దలతో జరుపుకున్నారు.

### సిఎం సహాయ నిధి పేదలకు వరం

**డిసిఎంఎస్ మాజీ వైస్ చైర్మన్ ఇంద్రసేనారెడ్డి**

**కొల్చారం, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరం అని డీసీఎంఎస్ మాజీ వైస్ చైర్మన్ ఇంద్రసేనారెడ్డి, ముత్రాజ్‌పల్లి సున్నం సతీష్ అన్నారు. గురువారం అంసానిపల్లి గ్రామానికి చెందిన కాశబోయిన లావణ్యకు రూ.1,00,000 రూపాయల ఎల్‌వోసీని అందజేశారు. ఈ సందర్బంగా డీసీఎంఎస్ మాజీ వైస్ చైర్మన్ ఇంద్రసేనారెడ్డి, ముత్రాజ్‌పల్లి సున్నం సతీష్‌లు మాట్లాడుతూ నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కాశబోయిన లావణ్యకు చికిత్స ఖర్చుల నిమిత్తం లక్ష రూపాయల ఎల్‌వోసీని ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి అందజేయడం జరిగిందన్నారు. ఎల్‌వోసీ మంజూరుకు కృషి చేసిన ఎమ్మెల్యే మదన్‌రెడ్డికి ప్రత్యేక కృజ్ఞతలు తెలిపారు.


మున్సిపల్ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే మదన్‌రెడ్డి

### మున్సిపల్ భవన నిర్మాణానికి ఎమ్మెల్యే శంఖుస్థాపన

**నర్సాపూర్, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త:** నర్సాపూర్‌లో నూతనంగా నిర్మిస్తున్న మున్సిపల్ భవన నిర్మాణానికి గురువారం నాడు ఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డి శంఖుస్థాపన చేశారు. నర్సాపూర్ ఐబి పక్కనగల స్థలంలో ఈ మున్సిఫల్ భవనం నిర్మాణం చేపడుతున్నారు.ఈ మేరకు భవన నిర్మాణానికిగాను సుమారు 5 కోట్లతో నిర్మిస్తున్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డి చేతుల మీదుగా శంఖుస్థాపన చేసి పనులను ప్రారంబించారు.ఈ సందర్బంగా ఎమ్మెల్యే మదన్‌రెడ్డి మాట్లాడుతూ నర్సాపూర్‌లో మున్సిపల్ భవన నిర్మాణానికిగాను రెండు స్థలాలను పరిశీలించగా అవి అనుకూలంగా పోవడంతో ఐబి పక్కన గల ఈ స్థలాన్ని ఎంపిక చేశామన్నారు. ఈమేరకు ఈ భవన నిర్మాన పనులను ప్రముఖ కాంట్రాక్టర్ దర్శన్‌రావుకు అప్పగించి నట్లు తెలిపారు. ఈమేరకు ఈ భవన నిర్మాణ పనులు రెండు మూడు నెలలోన పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో ఎమ్మెల్యే సిహెచ్ మదన్‌రెడ్డి తో పాటు రాష్ట్ర లేబర్ వల్ఫేర్ బోర్డు చైర్మన్ దేవేందర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ మురళీయాదవ్,మార్కెట్ కమిటీ చైర్మన్ అనసూయఅశోక్‌గౌడ్,,పిఆర్ డిఈ రాదికా లక్ష్మి,మున్సిపల్ కమీషనర్ చాముండేశ్వరి. మున్సిపల్ వైస్ చైర్మన్ నహిమొద్దీన్,కౌన్సిలర్‌లు అశోక్‌గౌడ్, యాదగిరి, బుచ్చేష్‌చాదవన, రాజెందర్, సురేవన తదితరులు పాల్గొన్నారు.

### మండల వ్యాప్తంగా వెలిసిన గణనాథులు

**వెల్దుర్తి, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త:** ఉమ్మడి వెల్దుర్తి మండల వ్యాప్తంగా వినాయక చవితి సందర్బంగా వాడ వాడల్లో యువకులు గణేష్ మండపాలను ఏర్పాటు చేసి గణనాథులను ప్రతిష్ఠించి పూజలు నిర్వహించారు.

### సిపిఎస్‌ను రద్దుచేసి యుపిఎస్‌ను పునరుద్దారించాలి

**కొండపాక, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త :** సిపిఎస్ విధానంవల్ల రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు తీవ్రంగా నష్టపోతున్నారని పిఆర్‌టియు రాష్ట్ర అసోషియెట్ అధ్యక్షుడు నర్ర భాస్కర్‌రెడ్డి, టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిట్యాల విజేందర్‌రెడ్డి, మండల అధ్యక్షుడు నర్ర రాంచంద్రారెడ్డి అవేదన వ్యక్తంచేశారు. గురువారం సిపిఎస్ విద్రోహ దినంగా పాటిస్తు భోజన విరామ సమయంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు పదవి విరమణ అనంతరం భద్రత ఉండదన్నారు. ప్రభుత్వం ఇప్పటికైన సిపిఎస్‌ను రద్దుచేసి ఒపిఎస్‌ను పునరుద్దారించాలి కోరారు. అంతకు ముందు తహసీల్దార్‌కు వినతి పత్రం అందించారు. రాజస్థాన్, చత్తీస్‌గడ్ రాష్ట్ర ప్రభుత్వాలు ఉద్యోగులకు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేస్తున్నాయని, తెలంగాన ప్రభుత్వం పాత పెన్షన్ విదానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జనరల్ సెక్రటరీ శ్రీనివాస్, జిల్లా, రాష్ట్ర బాధులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అదే విధంగా దుద్దెడ, సిర్సనగండ్ల ఉన్నత పాఠశాలల్లో యుపిఎస్‌సి ఇచ్చిన పిలుపు మేరకు ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జిలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. మండలంలోని పాఠశాలల్లో నల్ల బ్యాడ్జిలు ధరించి నిరసన వ్యక్తం చేశారు.

### నర్సాపూర్‌లో పండగ పూట దొంగల హల్‌చల్

**రెండు తులాల బంగారం, రూ. 15 వేల అపహరణ**

**నర్సాపూర్, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త:** నర్సాపూర్ పట్టణంలో పండగ పూట దొంగలు హల్‌చల్ సృష్టించారు. వరుసగా ఏడు ఇళ్లకు తాళాలు పగుల గొట్టి చోరికి పాల్పడ్డారు. ఈ ఘటన నర్సాపూర్‌లోని పెద్దమ్మ కాలనీలో బుధవారం రాత్రి జరిగింది. పెద్దమ్మ కాలనీ వాసులు తెలిపిన వివరాల ప్రకారం... కాలనీకి చెందిన ప్రభాకర్‌రెడ్డి రెండు పోషన్‌లలో, అంజిరెడ్డికి చెందిన రెండు పోషన్‌లలో, రవీందర్‌రెడ్డికి చెందిన రెండు పోషన్‌లలో, నర్సింగరావుకు చెందిన ఒక పోషన్‌లో బుధవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు తాళాలు పగులగొట్టి చోరికి యత్నించారు. ఇందులో బాలాజీ టిఫిన్ సెంటర్‌కు చెందిన వారి ఇంట్లో రెండు తులాల బంగారంతో పాటు 15 వేల నగదును అపహరించుకు పోయినట్లు బాధితులు తెలిపారు. చోరి జరిగిన సమయంలో వేరే ఇళ్లకు తాళాలు వేసి వివిధ పనుల నిమిత్తం వేరే గ్రామాలకు వెళ్ళినట్లు తెలిపారు. కాగా అర్ధరాత్రి సమయంలో ఇద్దరు వ్యక్తులు కాలనీలో సంచరించినట్లు సిసి కెమెరాల్లో రికార్డు అయ్యాయి. ఈ విషయం పోలీసులకు సమాచారం ఇవ్వడంతో వారు ఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. అయితే నర్సాపూర్‌లోని పెద్దమ్మ కాలనీలో ఒకేసారి ఏడు ఇండ్లల్లో తాళాలు పగులగొట్టి చోరికి ప్రయత్నించడంతో ప్రజలు ఉలిక్కిపడ్డారు ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ గంగరాజు తెలిపారు.


మాట్లాడుతున్న కాగజ్‌మద్దూర్, గూడెంగడ్డ గ్రామ రైతులు

### రైస్‌మిల్ యజమాని శ్రీధర్‌గుప్తపై దాడులు సరికాదు

**కాగజ్‌మద్దూర్, గూడెంగడ్డ గ్రామ రైతుల వెల్లడి**

**నర్సాపూర్, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త:** తడిసి ముక్కిపోయిన, మొలకెత్తిన ధాన్యాన్ని కొని రైతులను ఆదుకుంటున్న రైస్‌మిల్ వ్యాపారీ శ్రీధర్ గుప్తపై దాడులు చేయడం సరికాదని కాగజ్‌మద్దూర్, గూడెంగడ్డ గ్రామ రైతులు అన్నారు. గురువారం కాగజ్‌మద్దూర్‌లో గల శ్రీపాద రైస్‌మిల్‌లో గూడెంగడ్డ సర్పంచ్ జన్ముల నర్సింలు, కాగజ్‌మద్దూర్ ఉప సర్పంచ్, రైతులు మాట్లాడుతూ రెండు సంవత్సరాల నుండి పండించిన దాన్యాన్ని శ్రీపాద రైస్‌మిల్ యజమాని శ్రీధర్‌గుప్తకు అమ్ముకుంటున్నామన్నారు. వర్షాలకు తడిసిన, ముక్కిపోయినా, మొలకలెత్తినా ధాన్యాన్ని కూడ ఆయన కొనుగోలు చేశాడని చెప్పారు. దీంతో ఆర్ధికంగా లాభపడ్డామని తెలిపారు. శ్రీధర్‌గుప్త రైస్‌మిల్‌పై పదేపదే దాడులు చేయడం వల్ల తమకు ఎంతో నష్టం చేస్తున్నారని వారు వివరించారు. శ్రీధర్‌గుప్త జోలికి వస్తే ఊరుకునే ప్రసక్తి లేదని వారు హెచ్చరించారు.

**ఊపిరి ఉన్నంత వరకు రైతులకు అండగా ఉంటా : శ్రీధర్‌గుప్త**

ఊపిరి ఉన్నంత వరకు రైతులకు అండగా ఉంటానని శ్రీపాద రైస్‌మిల్ యజమాని శ్రీధర్‌గుప్త పేర్కొన్నారు. తడిసి ముద్దయిన, ముక్కిపోయినా, మొలకెత్తినా ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతులను ఆర్ధికంగా ఆదుకుంటానని అన్నారు. ఎవరో తనపై కక్షగట్టి రైస్‌మిల్ పై దాడులు చేయిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటివరకు దాడుల్లో ధాన్యాన్ని సీజ్ చేసి ప్రభుత్వం తీసుకెళ్లిందని తెలిపారు. తనకు ఎంత నష్టం వాటిల్లినా రైతుల వద్ద ఎటువంటి ధాన్యం నైనా కొంటానని తెలిపారు. ఎల్లప్పుడు రైతులకు అండగా ఉంటానని శ్రీదర్‌గుప్త వెల్లడించారు.

### వెల్దుర్తి బంద్ విజయవంతం


బంద్ నిర్వహిస్తున్న దృశ్యం

**వెల్దుర్తి, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త:** హైదరాబాద్‌లోని గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ అరెస్టుకు నిరసనగా హిందూ వాహిని, భజరంగ్‌దళ్, రాష్ట్రీయ స్వయం సేవక్ కార్యకర్తలు, హిందూ మద్దతుదారులు బంద్‌కు పిలుపునిచ్చారు. ఈ సందర్బంగా గురువారం వెల్దుర్తిలోని విద్యా సంస్థలు, వ్యాపార సంస్థలను స్వచ్ఛందంగా బంద్ చేయాలని వారు కోరారు. దీంతో విద్యా సంస్థలు, వ్యాపార సంస్థలు బంద్ నిర్వహించాయి. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ టీఆర్ఎస్ ప్రభుత్వం ఓట్ల కోసం రాజకీయం చేస్తుందని, అందుకోసమే ఎమ్మెల్యే రాజాసింగ్‌ను అరెస్టు చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వం ఇదే విధంగా వ్యవహరిస్తే రాబోయే ఎన్నికల్లో టీఆర్ఎస్‌కు ప్రజలు గుణపాఠం చెబుతారన్నారు. కార్యక్రమంలో శేఖర్‌గౌడ్, చందు, శంకర్‌చారి, శ్రీనివాస్, టైలర్ పోచయ్య, నవీన్‌కుమార్, యాదగిరి చారి, గణేష్ గుప్త, మహేష్, ప్రేమ్ కుమార్, పలువురు పాల్గొన్నారు.

### నల్ల బ్యాడ్జీలతో ఉపాధ్యాయుల నిరసన

**వెల్దుర్తి, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త:** పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలంటూ సెప్టెంబర్ 1వ తేదీని విద్రోహ దినంగా ఉద్యోగ, ఉపాధ్యాయులు గురువారం నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. ప్రభుత్వం సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలంటూ నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల నాయకులు వెంకటేశం, సాంబయ్య, ప్రతాప్‌సింగ్ పాల్గొన్నారు.

### పెన్షన్ భిక్ష కాదు.. ఉద్యోగుల హక్కు


నిరసన తెలుపుతున్న ఉపాధ్యాయులు

**కొల్చారం, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త:** ఉద్యోగ, ఉపాధ్యాయులకు పెన్షన్ భిక్ష కాదని, ఉద్యోగుల హక్కు అని టీపీటీఎఫ్ మెదక్ జిల్లా అధ్యక్షులు వి. సంగయ్య అన్నారు. సెప్టెంబర్ 1వ తేదీని పెన్షన్ విద్రోహ దినంగా పాటిస్తున్నట్లు తెలిపారు. గురువారం యూఎస్‌పీసీ ఆధ్వర్యంలో మండల పరిధిలోని చిన్నఘనపూర్ పాఠశాలలో నిరసన ప్రదర్శన నిర్వహించారు. సీపీఎస్ రద్దు కోరుతూ యూఎస్‌పీసీ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు నల్ల బ్యాడ్జీలు ధరించి లంచ్ అవర్స్‌లో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ సీపీఎస్ రద్దయ్యేవరకు పోరాటం కొనసాగిస్తామన్నారు. సెప్టెంబర్ 4న జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు నిరాహా దీక్ష కూడా చేస్తామన్నారు. ప్రభుత్వం ఉద్యోగ,ఉపాధ్యాయ వ్యతిరేక నిర్ణయాలు మానుకోవాలన్నారు. ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతుల షెడ్యూలు వెంటనే ప్రకటించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సీతారాములు, రమణ, సిద్ధిరాములు, మహేష్‌కుమార్ పాల్గొన్నారు.

### నేడు నేషనల్ లెవల్ మానిటరింగ్ సభ్యుల పర్యటన

**చిన్నశంకరంపేట, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త:** నేడు(శుక్రవారం) మండలంలో నేషనల్ లెవల్ మానిటరింగ్ సభ్యులు పర్యటించనున్నట్లు ఏపివో వెంకటసాయిగౌడ్ తెలిపారు. గురువారం ఆయన చిన్నశంకరంపేటలో మాట్లాడుతూ మండలంలోని సూరారం, గజగట్లపల్లి,ఎస్ కొండాపూర్, శాలీపేట గ్రామంలో ఈజీఎస్ పనులను పరిశీలించడానికి నేషనల్ లెవల్ మానిటరింగ్ టిం పర్యటిస్తుందని ఆయన తెలిపారు.

### ఇసుక వేలం...

**చిన్నశంకరంపేట,సెప్టెంబర్ 1, ప్రభాతవార్త:** కొన్ని రోజులుగా మండల పరిధి ఎస్ కొండాపూర్ గ్రామంలో దళారులు అక్రమంగా ఇసుకను నిల్వ ఉంచారు. ఈ విషయం 'వార్త' మంగళవారం ప్రచురించింది. స్పందించిన తహసీల్దార్ రాజేశ్వర్‌రావు ఆర్ఐ శ్రీహరిని పంపించి అక్రమంగా గ్రామంలో ఉంచిన సుమారు 50 ట్రాక్టర్ల ఇసుకను సీజ్ చేశారు. కాగా గురువారం నాడు సీజ్ చేసిన ఇసుకను బహిరంగ వేలం వేయగా 34,600రుపాయలు కొనుగోలు చేశారని తహసీల్దార్ తెలిపారు.


కొండాపూర్‌లో ఇసుకను వేలం వేస్తున్న ఆర్ఐ శ్రీహరి

# ఇంటింటికి సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

**ఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డి**


మాట్లాడుతున్న ఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డి

**నర్సాపూర్, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త:.** ప్రతి ఇంటింటికి సంక్షేమ పథకాలు అందించడమే టిఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం నర్సాపూర్‌లోని సాయికృష్ణ ఫంక్షన్ హాల్‌లో కళ్యాణలక్ష్మి చెక్కులు, ఆసరా పెన్షన్‌ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళ కమిషన్ చైర్‌పర్సన్ సునీతాలక్ష్మారెడ్డి, లేబర్ వేల్ఫేర్ బోర్డు చైర్మన్ దేవేందర్‌రెడ్డి, జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ చంద్రాగౌడ్, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ అనసూయ అశోక్‌గౌడ్, ఎంపిపి జ్యోతి సురేశ్‌నాయక్,జడ్‌పిటిసీ బాబ్యనాయక్, పిఎసిఎస్ చైర్మన్ రాజుయాదవ్, ఎంపిపి ఉపాధ్యక్షులు వెంకటనర్సింగరావు, మున్సిపల్ కమీషనర్ చాముండేశ్వరి, తహసీల్దార్ ఆంజనేయులు. ఎంపిడిఓ మార్టిన్ లూథర్,ఆత్మ కమిటీ చైర్మన్ గొర్రె వెంకట్‌రెడ్డి, మండల టిఆర్ఎస్ అధ్యక్షులు బోగ చంద్రశేఖర్, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ శివకుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మదన్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఇంటికి ఏదో ఒక సంక్షేమపథకం అందించాలన్న ఉద్దేశంతో సిఎం కెసిఆర్ ప్రజా సంక్షేమ పథకాలను అందిస్తున్నట్లు తెలిపారు. కళ్యాణలక్ష్మి, ఆసరా పెన్షన్ పథకాలు దేశంలోనే ఆదర్శంగా నిలుస్తుందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం 57 సంవత్సరాలు నిండిన ప్రతిఒక్కరికి పెన్షన్‌లు అందించారన్నారు. కార్యక్రమంలో మండల టిఆర్ఎస్ అధ్యక్షులు బోగ చంద్రశేఖర్, మార్కెట్ కమిటీ వైస్‌చైర్మనన హబీబ్‌ఖాన్, టిఆర్ఎస్ నాయ కులు అశోక్‌గౌడ్, పట్టణ టిఆర్ఎస్ అధ్యక్షులు పం బళ్ళ బిక్షపతి,మాజీ సర్పంచ్ వెంకట రమణారావు, కౌన్సిలర్‌లు, మండల సర్పంచ్‌లు, ఎంపిటిసీలు పాల్గొన్నారు.

### విద్యుదాఘాతంతో విద్యార్థి మృతి

**మెదక్, సెప్టెంబరు 1, ప్రభాతవార్త:** పాపన్నపేటమండల పరిధిలోని మల్లపేట గ్రామానికి చెందిన సాయికిరణ్ గౌడ్ విద్యుత్ షాక్‌తో మృతి చెందడంతో గ్రామంలో విషాయ చాయలు అలుముకున్నాయి. గ్రామానికి చెందిన సాయి కిరణ్‌గౌడ్ సంగారెడ్డి జిల్లా సదాశివపేట సమీపంలో గల లింగంపల్లి గురుకుల పాఠశాలలో 10వ తరగతిలో విద్యను అందుకుంటున్నాడు. పాఠశాలలో వినాయక నవరాత్రి ఉత్సవాలను పురష్కరించుకుని వినాయకుడిని ప్రతిష్ఠించుకుంటున్న తరుణంలో విద్యుత్ షాట్ తగలడంతో విద్యార్థి తిరిగిరాని లోకాలకు చేరిపోయాడు. గురువారం మల్లపేట గ్రామంలో విద్యార్థి సాయికిరణ్‌గౌడ్‌కు కన్నీటి వీడ్కోలు పలికారు.



తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న పిఆర్‌టియు నేతలు

## పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి

**మర్కుక్, సెప్టెంబర్ 1 (ప్రభాతవార్త):** సిపిఎస్ విధానం తొలగించి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని కోరుతూ తహసీల్దార్ అహ్మద్‌ఖాన్‌కు గురువారం పిఆర్‌టియు మండల అధ్యక్షుడు రామకృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శి కుమార్ ఆధ్వర్యంలో నాయకులు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిఆర్‌టియు రాష్ట్ర, జిల్లా శాఖ పిలుపు మేరకు పెన్షన్ విద్రోహ దినం సందర్భంగా మండలంలోని పాఠశాలల్లో ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరై నిరసన వ్యక్తం చేసినట్లు వారు తెలిపారు. వెంటనే సిపిఎస్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు తిరుపతిరెడ్డి, శ్రీనివాస్‌రావు, ఎస్.లక్ష్మీనారాయణ, రాష్ట్ర ఉపాధ్యక్షుడు షాబొద్దీన్, రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్‌చారి, జిల్లా మహిళా అసోసియేట్ అధ్యక్షురాలు నాగలక్ష్మి, మండల అసోసియేట్ అధ్యక్షులు శ్రీధర్, కార్యదర్శి దిలీప్, సీనియర్ నాయకులు రమణారావు, ముత్తయ్య, లావణ్య, భ్రమరాంబ, స్వాతి, సుదేష్ణ, రజిని, కవిత, జైపాల్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, కమలాకర్‌రెడ్డి, రవి, సిఆర్‌పి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## అధిక సాంద్రతలో పత్తి సాగు దిగుబడులు గణనీయం

**-జిల్లా వ్యవసాయాధికారి శివప్రసాద్**



అంగడి కిష్టాపూర్‌లో పత్తి పంటను పరిశీలిస్తున్న జిల్లా వ్యవసాయాధికారి శివప్రసాద్

*మర్కుక్, సెప్టెంబర్ 1 (ప్రభాతవార్త):* అధిక సాంద్రత పద్దతిలో పత్తి సాగు చేసిన రైతులకు దిగుబడులు గణనీయంగా పెరగనున్నాయని జిల్లా వ్యవసాయాధికారి శివప్రసాద్ తెలిపారు. మండల పరిధిలోని నర్సన్నపేట, అంగడికిష్టాపూర్ గ్రామాల్లో అధిక సాంద్రత పద్దతిలో సాగు చేసిన పత్తి పంటలను మండల వ్యవసాయాధికారి నాగేందర్‌రెడ్డితోకలిసి ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎకరాకు 25 నుండి 30 కేజీల యూరియా, 15 కిలోల పొటాష్ ఎరువులను వేసుకోవాలని పత్తి సాగు రైతులకు సూచించారు. సాధారణంగా హైబ్రిడ్ వంగడాలను రైతులు ఎకరానికి 4,938 నుండి 7,407 మొక్కల సంఖ్య ఉండడంతో మొక్కలు పెరగడంతోపాటు పంటకాలం పెరుగుతుందని, తద్వారా గులాబి రంగు పురుగు ఉధృతి ఎక్కువ కావడంతో ఆశించిన మేరకు దిగుబడి రాకపోవచ్చని, దీనికి వ్యవసాయాధికారుల సూచనలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారులు రజినికాంత్, రైతులు గణేష్, బాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కూరగాయల మార్కెట్ అభివృద్ధికి కృషి

**-మార్కెట్ కమిటీ చైర్మన్ జహంగీర్**



హమాలీలకు దుస్తులు అందజేస్తున్న చైర్మన్ జహంగీర్

**ములుగు, సెప్టెంబర్ 1 (ప్రభాతవార్త):** వంటిమామిడి కూరగాయల మార్కెట్ అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు మార్కెట్ కమిటీ చైర్మన్ జహంగీర్ అన్నారు. గురువారం వంటిమామిడి కూరగాయల మార్కెట్‌లో హమాలీలకు దుస్తులు, గుర్తింపు కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా చైర్మన్ జహంగీర్ మాట్లాడుతూ తెలంగాణలో వంటిమామిటి కూరగాయల మార్కెట్ అతిపెద్ద మార్కెట్‌గా అవతరించబోతుందన్నారు. మార్కెట్‌లో 123 కాంటాలు ఉండగా 145 మంది హమాలీ కార్మికులు ఉన్నారు. మార్కెట్‌కు కూరగాయలు తీసుకువచ్చే రైతులు అకస్మాత్తుగా మరణించినట్లయితే వారికి మార్కెట్ తరపున రూ.లక్ష అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కోడూరు భూపాల్‌రెడ్డి, డైరెక్టర్లు ఏనుగు బాపురెడ్డి, నిమ్మకాయల గణేష్, చంద్రశేఖర్‌రెడ్డి, బాలయ్య, కృష్ణమూర్తి, తిరుపతినాయక్, మల్లాగౌడ్, మహేష్‌యాదవ్, కార్యదర్శి రేవంత్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

### ఉపసర్పంచ్ రాజీనామా ఆమోదం

**ములుగు, సెప్టెంబర్ 1 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని నాగిరెడ్డిపల్లి గ్రామ పంచాయతీకి చెందిన పల్లె పద్మ మూడో వార్డు సభ్యత్వానికి ఉప సర్పంచ్ పదవికి ఇటీవల రాజీనామా చేశారు. గురువారం ములుగు ఎంపిడిఓ వెంకటేశ్వర్‌రెడ్డి పల్లె పద్మ రాజీనామాను ఆమోదిస్తున్నట్లు తెలిపారు.

## సిపిఐ మహాసభలను విజయవంత చేయాలి



వాల్‌పోస్టర్లు విడుల చేస్తున్న అందె అశోక్

**చేర్యాల, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త :** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ తెలంగాణ రాష్ట్ర 3వ మహాసభలు ఈనెల 4 నుండి 7 వరకు రంగారెడ్డి జిల్లా శంషాబాద్‌లో జరుగనున్నాయని కార్యకర్తలు అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్ పిలుపునిచ్చారు. అనంతరం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వాల్ పోస్టర్లను విడుదల చేశారు. పోస్టర్లు విడుదల చేసిన వారు ఈరి భూమయ్య, పొన్నబోయిన మహేందర్, వలబోజు నర్సింహాచారి, గూడెపు సుదర్శన్, ఆత్మకూరి హరికృష్ణ, సురేందర్, కిష్టయ్య, రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

### గణేశుడికి పూజలు నిర్వహించిన మున్సిపల్ చైర్‌పర్సన్

**హుస్నాబాద్, సెప్టెంబరు 1,ప్రభాతవార్త:** పట్టణంలోని శ్రీదాస ఆంజనేయ దేవాలయంలో బుధవారం రాత్రి ఏర్పాటు చేసిన గణనాథునికి గురువారం మున్సిపల్ చైర్‌పర్సన్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మెన్ అయిలేని అనిత‌శ్రీనివాస్‌రెడ్డి, కోఆప్షన్ సభ్యులు శంకర్‌రెడ్డి, మాధవరెడ్డి, రవిందర్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

**గోదాం గడ్డలో...**

పట్టణంలోని గోదాం గడ్డలో నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బుధవారం ఏర్పాటు చసిన 25 ఫీట్ల భారీ గణనాథునికి మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న కొబ్బరికాయ కొట్టి శోభాయాత్రను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస చైర్మెన్ అయిలేని అనితశ్రీనివాస్‌రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మెన్ ఎడబోయిన తిరుపతిరెడ్డి, మాజీ ఎంపిపి ఆకుల వెంకట్, కౌన్సిలర్ దొడ్డి శ్రీనివాస్, నాయకులు బొల్లి శ్రీనివాస్, కొత్తపల్లి అశోక్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.



ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్

# రఘునందన్‌రావుపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఊరుకోం

**తొగుట, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త:** దుబ్బాక నియోజకవర్గం అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్న ఎమ్మెల్యే రఘునందన్‌రావుపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే చూస్తూఉరుకోమని బిజెపి మండల అధ్యక్షులు చిక్కుడు చంద్రం, సీనియర్ నాయకులు విభీషన్‌రెడ్డి, నర్సింహారెడ్డి టిఆర్‌ఎస్ నాయకులను హెచ్చరించారు. గురువారం వారు విలేకరులతో మాట్లాడారు. దుబ్బాక నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో 14,15వ ఫైనాన్స్ నిధులతో పలు అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందన్నారు. టిఆర్‌ఎస్ ప్రజాప్రతినిధులు దుబ్బాక నియోజకవర్గానికి ఒరగబెట్టిందేమిలేదన్నారు. టిఆర్‌ఎస్ నాయకులు దిగజారుడు మాటలు మాట్లాడితే పదింతలు ఎక్కువ మాట్లాడాల్సి వస్తుందన్నారు. ఎమ్మెల్యే రఘునందన్ రావు ప్రత్యేక చొరవతో తొగుట మండలం ఎంతో అభివృద్ధి చెందుతుందన్నారు. అభివృద్ధి చేతగానీ టిఆర్‌ఎస్ నాయకులకు మాటాలు మాత్రం వస్తాయన్నారు. సమావేశంలో పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, ప్రవీణ్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, నవీన్‌రెడ్డి, నరేష్‌గౌడ్, చంద్రశేఖర్‌గౌడ్, రాజు,పరమేష్, దాసరి కళ్యాణ్‌దాస్, రాజశేఖర్, అంజనేయులు, మురళి, శేఖర్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, బాల్‌రెడ్డి, బాల్‌రాజ్,గణేష్, కర్ణాకర్ తదితరులు పాల్గొన్నారు.

**ఎమ్మెల్యేను విమర్శించే నైతిక హక్కు టిఆర్‌ఎస్ నేతలకు లేదు**

**మిరుదొడ్డి, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త :** దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావును విమర్శించే కనీస నైతిక హక్కు టిఆర్‌ఎస్ నాయకులకు లేదని బిజెపి మండల అధ్యక్షులు దేవరాజ్, జిల్లా ఉపాధ్యక్షులు మొగుళ్ల మల్లేశం అన్నారు. గురువారం వారు విలేకరులతో మాట్లాడుతూ టిఆర్‌ఎస్ నాయకుల తీరుతోనే ఏడేళ్లుగా దుబ్బాక నియోజకవర్గం అభివృద్ధికి నోచుకోలేదన్నారు. ఉప ఎన్నికల్లో ఓడిపోయామని అక్కసుతోనే ఎమ్మెల్యే రఘునందన్ రావుపై టిఆర్‌ఎస్ నాయకులు అర్థం, పర్థం లేకుండా ఆరోపణలు, విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. ఉప ఎన్నికలో టిఆర్‌ఎస్ నాయకులకు ప్రజలు గుణపాఠం చెప్పినా బుద్ధి రావడం లేదన్నారు. దుబ్బాకలో బిజెపి గెలిచి ఏం చేసిందని మాట్లాడుతున్నారు.. మరి రెండుసార్లు గెలిచి ఏడేళ్లుగా ఎంపిగా ఉండి నువ్వేం ఒరగబెట్టవో తెలపాలన్నారు. సిద్దిపేట, గజ్వేల్ తరహా దుబ్బాక నియోజకవర్గాన్ని ఎందుకు అభివృద్ధి చేయడం లేదని ప్రశ్నించారు. ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డి దుబ్బాక నియోజకవర్గాన్ని చేసిందేమిలేదన్నారు. సమావేశంలో నాయకులు తోకల శ్రీనివాస్‌రెడ్డి, అశగౌడ్, స్వామి, శ్రీనివాస్, ఎల్లం, సదానందం, రమేష్, నిఖిల్, లింగం, రాములు, కుమార్, భాను, భాస్కర్, యాదగిరి పాల్గొన్నారు.

**సిఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ**

బిజెపి మిరుదొడ్డి మండల అధ్యక్షులు దేవరాజు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే రఘునందన్‌రావు కృషితో మండలంలోని 13 మంది లబ్దిదారులకు రెండు లక్షల 75 వేల సిఎంఆర్‌ఎఫ్ చెక్కులు మంజూరు కావడంతో గురువారం లబ్దిదారులకు అందించారు.



తొగుటలో విలేకరులతో మాట్లాడుతున్న బిజెపి నాయకులు



మిరుదొడ్డిలో మాట్లాడుతున్న బిజెపి నాయకులు

## విద్యాసరస్వతీ అమ్మవారిని దర్శించుకున్న జడ్జి ప్రియాంక

**వర్గల్, సెప్టెంబర్ 1 (ప్రభాతవార్త):** వర్గల్ శ్రీవిద్యాసరస్వతీ క్షేత్రాన్ని గురువారం గజ్వేల్ కోర్టు జడ్జి ప్రియాంక సందర్శించి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వారికి అమ్మవారి తీర్థప్రసాదాలు అందజేయడంతో పాటు శేషవస్త్రంతో ఘనంగా సన్మానించారు.

## విద్యార్థికి చేయూత

**తొగుట, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త:** మండల పరిధిలోని కాన్గల్ గ్రామానికి చెందిన ఎండి యాస్మిన్ రాజీవ్‌గాంధీ యూనివర్సిటీ నాలెడ్జ్ అఫ్ టెక్నాలజీ ఐఐటి బాసరలో సీటు రావడంతో వైస్‌ఎంపిపి బాసిరెడ్డి శ్రీకాంత్‌రెడ్డి విద్యార్థినిని గురువారం అభినందించారు. విద్యార్థి చదువుల కోసం సహాయం అందిస్తానని భరోసా ఇచ్చారు. ఈసందర్భంగా విద్యార్థికి ఆర్థిక సహాయం అందజేశారు.

## సిద్దిపేట బంద్ ప్రశాంతం

**సిద్దిపేట అర్బన్, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త:** గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్‌పై పిడి యాక్టు కేసు పెట్టి అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ హిందు ధార్మిక సంఘాల అధ్వర్యంలో గురువారం సిద్దిపేటలో నిర్వహించిన బంద్ ప్రశాంతంగా ముగిసింది. విశ్వహిందు పరిషత్, భజరంగ్‌దళ్ నాయకులు పట్టణంలోని బైక్ ర్యాలీ నిర్వహించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. పట్టణంలోని గాంధీ చౌక్, లాల్‌కమాన్ ఏరియా, సుభాష్‌రోడ్డు, మెదక్‌రోడ్డులలో వ్యాపారులు దుకాణాలను స్వచ్ఛందంగా మూసి వేసి బంద్‌లో పాల్గొన్నారు. ఈసందర్భంగా విశ్వహిందు పరిషత్, భజరంగ్‌దళ్ నాయకులను పోలీసులు అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. కార్యక్రమంలో విశ్వహిందు పరిషత్, భజరంగ్‌దళ్ నాయకులు రాజారామ్, నరేష్, దినేష్, మురళి, తాటికొండ శీను, వెంకట్‌గౌడ్, రేణుకాప్రసాద్‌గౌడ్, రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కారోబార్లకు కనీస వేతనం రూ.25 వేలు చెల్లించాలి

**బెజ్జంకి, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త:** గ్రామ పంచాయతీల్లో ఇంటి పన్ను వసూలు, శానిటేషన్ పనులు, రికార్డుల నిర్వహణ వంటి ఎన్నోరకాల పనులను నిర్వహిస్తున్న కారోబార్లను ప్రభుత్వం విస్మరిస్తుందని కారోబార్లకు స్పెషల్ స్టేటస్ లేదా గ్రామ పంచాయతీ సెక్రటరీలకు అసిస్టెంట్ సెక్రటరీలుగా నియమించాలని.. కనీస వేతనం రూ.25 వేలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ గురువారం ఎమ్మెల్యే రసమయి బాలకిషన్‌కు మండల కారోబార్ల సంఘం అధ్వర్యంలో6 వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో కారోబార్ల సంఘం మండల అధ్యక్షులు బోనగిరి లక్ష్మణ్, ఉపాధ్యక్షులు కొంకటి అశోక్, పబ్బతి స్వామి, ప్రధాన కార్యదర్శి కొడముంజ బాబు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగుల జీవితాలతో చెలగాటం ఆడడం తగదు

**వర్గల్, సెప్టెంబర్ 1 (ప్రభాతవార్త):** పాత పెన్షన్ విధానాన్ని అమలుచేయాలని డిమాండ్ చేస్తూ గురువారం వర్గల్ మండల తహసీల్దార్ కార్యాలయం వద్ద ఉద్యోగ, ఉపాధ్యాయులు నిరసన ప్రదర్శన చేపట్టారు. ఈ సందర్భంగా పిఆర్‌టియు అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు భాస్కర్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయుల పొట్టగొట్టే జిఓలను ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని పేర్కొన్నారు. పాత పెన్షన్ విధానం తిరిగి ఉద్యోగ, ఉపాధ్యాయులకు వర్తింపజేయాలని కోరుతూ విద్రోహదినంగా పాటించి నిరసన తెలుపుతున్నట్లు వారు చెప్పారు. అనంతరం వర్గల్ తహసీల్దార్ సతీష్‌కుమార్‌కు వారు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నేతలు వెంకట్‌రెడ్డి, సుభాష్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కుకునూరుపల్లి బంద్ ప్రశాంతం

**కొండపాక, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం అమలంభిస్తున్న హిందు వ్యతిరేక విధానలకు నిరసనగా గురువారం విశ్వహిందు పరిషత్, బజరంగ్‌దళ్ ఆధ్వర్యంలో కుకునూరుపల్లిలో ర్యాలీ నిర్వహించి బంద్ పాటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నమన్నారు. ఈ సందర్భంగా వ్యాపార సంస్థల యజమానులు స్వచ్ఛందంగా బంద్‌లో పాల్గొన్నారు. ఎమ్మెల్యే రాజాసింగ్‌పై కేసులు కొట్టివేసి వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఉప్పల రాజు, ఉప్పల పాండు రంగం, గంగిశెట్టి బాలయ్య, కుకునూరుపల్లి ఆర్య వైశ్యసంఘం అధ్యక్షుడు గంగిశెట్టి శ్రీనివాస్, సత్యం, గౌరారం కృష్ణ, పాల్గొన్నారు.

## విద్యా సదస్సు కరపత్రం ఆవిష్కరణ

**గజ్వేల్, సెప్టెంబర్ 1 (ప్రభాతవార్త):** ఈనెల 3వ తేదీన గజ్వేల్ జోన్ ఆధ్వర్యంలో జరగబోయే విద్యా సదస్సుకు సంబంధించిన కరపత్రాలను గురువారం ఆవిష్కరించారు. విద్యారంగ సమస్యలు, పరిష్కారాలు, ఉపాధ్యాయుల కర్తవ్యాలు అనే అంశంపై రిటైర్డ్ ఐఏఎస్, ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ సలహాదారు ఆకునూరి మురళి ప్రసంగిస్తారని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ఉపాధ్యాయులు, సామాజికవేత్తలు పెద్దఎత్తున హాజరుకావాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు రాజులు, రాష్ట్ర మాజీ అధ్యక్షుడు రామచంద్రం, జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లికార్జున్, వివిధ మండలాల బాధ్యులు పాపిరెడ్డి, పర్వతం నర్సయ్య, ఎల్లయ్య, నర్సింలుగౌడ్, పెంటయ్య, యాదయ్య, రాములు, సంతోషన, వరప్రసాద్, వెంకట్ పాల్గొన్నారు.

## సిసి రోడ్డు పనులకు భూమిపూజ

**హుస్నాబాద్ టౌన్, సెప్టెంబరు 1,ప్రభాతవార్త :** పట్టణంలోని రెండవ వార్డులో ఎస్సి సబ్‌ప్లాన్ ద్వార మంజూరైన నిధులతో కౌన్సిలర్ బోజు రమాదేవి రవీందర్ ఆధ్వర్యంలో సీసీరోడ్లు, మురుగు కాలువలకు భూమిపూజ నిర్వహించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించారు. ఈ కార్య క్రమంలో మున్సిపల్ వైస్ చైర్మెన్ అయిలేని అనితశ్రీనివాస్‌రెడ్డి, కౌన్సిలర్లు గోవింద రవి, దొడ్డి శ్రీనివాస్, బొజ్జ హరీష్, వల్లపు రాజు, పున్న లావణ్యసది, మ్యాదరబోయిన వేణుయాదవ్‌తో పాటు తదితరులు మున్సిపల్ కమిషనర్ రాజమల్లయ్య పాల్గొన్నారు.

**విద్యార్థులకు యూనిఫాం పంపిణీ**

హుస్నాబాద్‌లోని ప్రభుత్వ బాలికల పాఠశాలలో గురువారం మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న విద్యార్థులకు యూనిఫాంలు పంపిణీ చేశారు. అనంతరం తిబుల్ ఐటిలో సీటు సాధించిన ముక్కెర కార్తీక్‌ను శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మెన్ అయిలేని అనితశ్రీనివాస్ రెడ్డి, కౌన్సిలర్లు దొడ్డి శ్రీనివాస్, వల్లపు రాజుతో పాటు మాజీ ఎంపీపీ ఆకుల వెంకట్, ప్రధానోపాధ్యాయులు వెంకటయ్య, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలి

హుస్నాబాద్ రూరల్, సెప్టెంబరు 1,ప్రభాతవార్త : సిపిఎస్ కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కిమ్ విధానాన్ని రద్దు చేస్తూ పాత పెన్షన్ విధానాన్ని పునరుద్దరించాలని పిఆర్‌టియూ హుస్నాబాద్ మండల అధ్యక్షుడు పంజా రాజమల్లు డిమాండ్ చేశారు. గురువారం రోజున పిఆర్‌టియు రాష్ట్ర కమిటి పిలుపు మేరకు మండలంలోని ఉపాధ్యాయుని ,ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలతో విధులకు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సెప్టెంబరు ఒకటో తేదీని పెన్షన్ విద్రోహ దినంగా మండలంలో దాదాపు 60 మందికి పైగా ఉపాధ్యాయులు నిరసన తెలిపినట్లు సూచించారు.

## ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షుడిగా పిట్ల సత్యనారాయణ

**మర్కుక్, సెప్టెంబర్ 1 (ప్రభాతవార్త):** తెలంగాణ ముదిరాజ్ మహాసభ మర్కుక్ మండల అధ్యక్షునిగా పాములపర్తి గ్రామానికి చెందిన పిట్ల సత్యనారాయణముదిరాజ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా గురువారం ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు, ఎమ్మెల్సీ డాక్టర్ బండ ప్రకాష్ ముదిరాజ్ పిట్ల సత్యనారాయణకు నియామకపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ రాష్ట్ర మహాసభ ఉపాధ్యక్షుడు, గజ్వేల్ నియోజకవర్గ ఇన్‌ఛార్జి కొట్టాల యాదగిరిముదిరాజ్, కొరివి కృష్ణస్వామి సేవా సమితి గజ్వేల్ నియోజకవర్గ ఇన్‌ఛార్జి నగేష్‌ముదిరాజ్‌లు మాట్లాడుతూ మర్కుక్ మండల ముదిరాజ్‌ల సమక్షంలో మండల కమిటీ పూర్తిస్థాయిలో వేశామన్నారు. ముదిరాజ్‌లను ఏకం చేయడానికి కమిటీ సభ్యులు పనిచేయాలని సూచించారు. మండల అధ్యక్షునిగా పిట్ల సత్యనారాయణ, ఉపాధ్యక్షులుగా పాతూరు కుమార్, పుట్ట ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శిగా శ్రీరాం, దశరథ, సహాయ కార్యదర్శిగా శ్రీశైలం, సంయుక్త కార్యదర్శిగా భవానందపూర్ కర్ణాకర్, కోశాధికారిగా సంఘం సత్యనారాయణ, ముఖ్య సలహాదారునిగా బోయిని కృష్ణ, సోషల్‌మీడియా ఇన్‌ఛార్జిగా లింగ సత్యనారాయణ, ప్రచార కార్యదర్శిగా పుట్ట నర్సింలులు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు వారు తెలిపారు.

**అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు సహకారం అందిస్తాం : పిల్లి రాజయ్య**

**కోహెడ, సెప్టెంబరు 1, ప్రభాతవార్త :** మండల పరిధిలోని సముద్రాల గ్రామంలో డా బిఆర్ అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు సహకరిస్తానని మాజీ సర్పంచ్ పిల్లి రాజయ్య, టిఆర్‌ఎస్ నాయకులు పూల బాలయ్య హామీ ఇచ్చారు. బుధవారం రాత్రి ఎస్సి కాలనీలో ఆయన సొంత ఖర్చులతో వినాయక మండపాన్ని ఏర్పాటు చేయించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు మండపాన్ని పూర్తి చేసిన మాజీ సర్పంచ్ రాజయ్యకు యువత ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి వేల్పుల శ్రీనివాస్, గ్రామస్తులు పోలోజు శ్రీధర్(వెల్డింగ్), పూజారి వీరన్న, కొండని సతీష్, వేల్పుల రవి, కనగండ్ల శ్రీకాంత్, కనగండ్ల శ్రీధర్, వేల్పుల సంపత్, చింతకింది మహేష్, కనగండ్ల రాకేష్, ప్రశాంత్, విష్ణు, కొండని శ్రీధర్, ప్రజాప్రతినిధులు, కుల సంఘం పెద్దలు పాల్గొన్నారు.

## నేడు నీటి సరఫరా నిలిపేత

**సిద్దిపేట అర్బన్, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త:** సిద్దిపేటకు తాగునీటిని సరఫరా చేసే చిన్నకోడూరు మండలం కమ్మర్లపల్లి వద్ద గల ఎయిరేటర్ ట్యాంకు, ప్రీ సెట్లింగ్ ట్యాంక్, వాష్ వాటర్ ట్యాంకు, ఫిల్టర్ బెడ్‌ల క్లీనింగ్, మరమ్మత్తుల దృష్ట్యా ఈనెల 2న సిద్దిపేట పట్టణంలోని పలు వార్డులకు తాగునీటి సరఫరా నిలిపివేయడం జరుగుతుందని కమీషనర్ రవీందర్‌రెడ్డి గురువారం తెలిపారు. పట్టణంలోని 16,18,19,20,21,32,33,34,35, 36,37,38,39,10 వార్డులకు నీటి సరఫరాకు అంతరాయం కలుగుతుందన్నారు. అయావార్డుల ప్రజలు నీటిని పొదుపుగా వినియోగించుకోవాలన్నారు. పనులు పూర్తికాగానే ఎప్పటిలాగానే నీటి సరఫరా జరుగుతుందన్నారు.

## రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయులుగా నలుగురు ఎంపిక

**సిద్దిపేట రూరల్, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త :** రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయులుగా జిల్లా నుంచి నలుగురు ఉపాధ్యాయులు ఎంపికయ్యారు. వివరాలు ఇలా ఉన్నాయి. సిద్దిపేట మున్సిపల్ పరిధిలోని రంగధాంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన రాంప్రసాద్ అలాగే మర్కుక్ మండలం అంగడికిష్టాపూర్‌కు చెందిన ఎస్‌జిటి ఉపాధ్యాయుడు ఓంకర్ రాధాకృష్ణ, ములుగు మండలం క్షీరసాగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు శ్రీనివాస్‌రెడ్డి, వర్గల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన అమరవాధి రాజశేఖర్‌శర్మలు రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎన్నికైనట్లు ప్రభుత్వం ఉత్తర్వుల్లో పేర్కొంది.

## క్రీడలకు పెద్దపీట వేస్తున్న ప్రభుత్వం

**ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి**

**గజ్వేల్, సెప్టెంబర్ 1(ప్రభాతవార్త):** క్రీడలకు ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని రాష్ట్ర ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం గజ్వేల్ పట్టణంలోని బాలికల ఎడ్యుకేషన్ హబ్ గ్రౌండ్‌లో జిల్లా స్థాయి సెపక్ తక్రా ఎంపిక పోటీలను ప్రతాప్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ స్థాయిలో క్రీడాకారుల నైపుణ్యాన్ని వెలికితీసేందుకే క్రీడలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో అన్ని హంగులతో 28 ఎకరాలతో క్రీడా మైదానం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. జిల్లా సెపక్ తక్రా అసోసియేషన్ ఆధ్వర్యంలో సబ్ జూనియర్ బాల బాలికలు, సీనియర్ స్త్రీ, పురుషుల ఎంపికలను నిర్వహించారు. ఈ ఎంపికలో 100 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఎంపికైన వారు ఈనెల 4వ తేదీన విక్టోరియా ప్లేగ్రౌండ్ హైద్రాబాద్‌లో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని జిల్లా సెపక్ తక్రా అసోసియేషన్ అధ్యక్షుడు సామల్ల సాయిప్రేమ్, కార్యదర్శి ఎన్.విజయరేఖ పేర్కొన్నారు. అనంతరం వంటేరు ప్రతాప్‌రెడ్డి సెపక్ తక్రా క్రీడలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ ఏఎంసి చైర్మన్ మాదాసు శ్రీనివాస్, రాష్ట్ర టెన్నిస్ వాలీబాల్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు ఎంఎస్‌కె.హైదర్‌పటేల్, సెపక్ తక్రా జిల్లా ఉపాధ్యక్షుడు గులాం అహ్మద్, ట్రెజరర్ ఎ.నవీన్, స్థానిక బాలికల ఉన్నత పాఠశాల హెచ్‌ఎం రుక్మిణి, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ గోపి, కౌన్సిలర్లు గుంటుకు రాజు, లక్ష్మారెడ్డి, టిఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు నవాజ్‌మీరా, అహ్మద్, బ్రిలియంట్ స్కూల్ ప్రిన్సిపాల్ జైపాల్‌రెడ్డి, పిఈటిలు ఎ.దేవరాజ్, ఎన్.గోవర్ధన్‌రెడ్డి, భాను, ఆంజనేయులు, బస్వరాజ్, విజయ్, ప్రభు, నరేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

**ఘనంగా వినాయకునికి పూజలు**

గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని 19వ వార్డులోని గోదాం వద్ద వినాయకునికి గురువారం ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి పూజలు నిర్వహించారు. అనంతరం కౌన్సిలర్ గుంటుకు శిరీషరాజు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదానకార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎన్‌సి.రాజమౌళి, కౌన్సిలర్ గుంటుకు శిరీషరాజు, కిషన్‌రెడ్డి, తెరాస పట్టణ అధ్యక్షుడు నవాజ్‌మీరా, ఇటిక్యాల సర్పంచ్ చంద్రశేఖర్‌గుప్త పాల్గొన్నారు.

## పిఆర్‌టియు ఆధ్వర్యంలో పెన్షన్ విద్రోహ దినం

**గజ్వేల్, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త :** సెప్టెంబర్ 1 పెన్షన్ విద్రోహ దినం సందర్భంగా పిఆర్‌టియు గజ్వేల్ మండల అధ్యక్షుడు ఊడెం వేమారెడ్డి, ప్రధాన కార్యదర్శి లింగంగౌడ్ ఆధ్వర్యంలో మండలంలోని అన్ని పాఠశాలల్లో ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలతో విధులకు హాజరై నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్‌కు పిఆర్‌టియు పక్షాన సిపిఎస్‌ను రద్దు చేయాలని మెమోరాండం అందించారు. ఈ సందర్భంగా వేమారెడ్డి మాట్లాడుతూ నూతన పెన్షన్ స్కీమ్‌కు వ్యతిరేకంగా చేపట్టిన నిరసన కార్యక్రమాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళాలని తహసీల్దార్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు రామకృష్ణారెడ్డి, కె.హన్మంతరెడ్డి, ఎం.రవీందర్‌రెడ్డి, బి.పోచయ్యగౌడ్, జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు నాగరాజు, మండల అసోసియేట్ అధ్యక్షుడు సిహెచ్.భూపతిరెడ్డి, కార్యదర్శి వై.నాగరాజు, ఏ.వేణు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను పరామర్శించిన జెఎస్ఆర్

**హుస్నాబాద్, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త :** హుజురాబాద్ శాసనసభ్యులు ఈటల రాజేందర్ తండ్రి ఈటల మల్లయ్య ఇటీవల మరణించగా విషయం తెలుసుకున్న వృక్షప్రసాద దాత, హుస్నాబాద్ బిజెపి నాయకులు జన్నపు రెడ్డి సురేందర్‌రెడ్డి గురువారం హుజురాబాద్ మండలంలోని కమలాపూర్ లోగల వారి ఇంటికి వెళ్లి పరామర్శించారు. అనంతరం మల్లయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళి అర్పించి మృతికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. పరామర్శించిన వారిలో టీమ్ జేఎస్ఆర్ సభ్యులు పాల్గొన్నారు.

**ఈటలను పరామర్శించిన ముదిరాజ్ సంఘం నాయకులు...**

హుస్నాబాద్ మండలంలోని మహ్మదాపూర్ గ్రామ ముదిరాజ్ సంఘం నాయకులు ఇటీవల హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ తండ్రి మరణి ంచిన విషయం తెలుసుకుని గురువారం రోజున కమలాపూర్‌లోని వారి గృహంలో ఈటల రాజేందర్‌ను కలసి పరామర్శించి ఈటల తండ్రి మల్లయ్య చిత్ర పటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో మహ్మదాపూర్ గ్రామ ముదిరాజ్ సంఘం నాయకులు బొల్లి శ్రీనివాస్, పిట్టల క్రాంతితో పాటు తదితరులు ఉన్నారు.

## పేదలకు అండగా టిఆర్‌ఎస్ ప్రభుత్వం

**ములుగు, సెప్టెంబర్ 1 (ప్రభాతవార్త):** పేద, బడుగు, బలహీనవర్గాలకు అండగా టిఆర్‌ఎస్ ప్రభుత్వం నిలుస్తుందని ఎంపిటిసిల ఫోరం అధ్యక్షుడు లింగారెడ్డి, ఏఎంసి వైస్ చైర్మన్ కోడూరు భూపాల్‌రెడ్డి పేర్కొన్నారు. మామిడ్యాల గ్రామానికి చెందిన మన్నె నర్సమ్మకు సిఎం సహాయనిధి నుండి మంజూరైన రూ.లక్షా 70వేల చెక్కును వారు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల అనారోగ్యానికి గురైన మన్నె నర్సమ్మ ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో వైద్యం చేయించుకొని వాటికి సంబంధించిన వైద్య ఖర్చుల బిల్లులను సిఎం సహాయనిధికి దరఖాస్తు చేసుకోగా నర్సమ్మకు లక్షా 70వేలు మంజూరయ్యాయన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సత్తయ్యచారి, కోడూరు నర్సింహ్మారెడ్డి, తెరాస పార్టీ అధ్యక్షుడు బబ్బూరి వీరేశం, గ్రామ కో-ఆప్షన్ సభ్యుడు తొలిచుక్క జగదీశ్వర్, పసుల బాలయ్య, ఘంట గణేష్, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

**మర్కుక్, సెప్టెంబర్ 1 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని పాములపర్తి గ్రామానికి చెందిన కొత్వాల నర్సింలు గుండెపోటుతో మరణించారు. విషయం తెలుసుకున్న టిఆర్‌ఎస్ మండల బిసిసెల్ అధ్యక్షుడు మ్యాకల కనకయ్యముదిరాజ్ గురువారం మృతుని కుటుంబాన్ని పరామర్శించి రూ. 5 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. వీరితో పాటు తెరాస యూత్ విభాగం మండల అధ్యక్షుడు కర్ణాకర్, పాములపర్తి యూత్ అధ్యక్షుడు మురళి, కొత్వాల్ రాజు, నర్సింలు, శంకర్, కర్ణాకర్‌లు ఉన్నారు.

### బాధిత కుటుంబానికి...

**జగదేవ్‌పూర్, సెప్టెంబర్ 1 (ప్రభాతవార్త):** మండల కేంద్రానికి చెందిన మంద సాయిలు ఇటీవల మృతిచెందగా విషయం తెలుసుకున్న మండల మేస్త్రీ సంఘం సభ్యులు మృతుని కుటుంబాన్ని పరామర్శించి రూ.15వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమతో కలిసి పనిచేసిన మిత్రుడు మంద సాయిలు మృతిచెందడం బాధాకరమని, మృతుని కుటుంబానికి మేస్త్రీ సంఘం అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మేస్త్రి సంఘం మండల ఉపాధ్యక్షుడు సుధాకర్, గ్రామ అధ్యక్షుడు దాచారం ఆంజనేయులు, కృష్ణ, కనకయ్య, కొండయ్య, అయిలయ్య, నాగరాజు, బిక్షపతి, మల్లేశం, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

### పేద కుటుంబానికి...

మర్కుక్, సెప్టెంబర్ 1 (ప్రభాతవార్త): మండల పరిధిలోని పాములపర్తి గ్రామానికి చెందిన మంగలి నర్సింహులు అనారోగ్యంతో మృతిచెందగా విషయం తెలుసుకున్న ఎంపిపి పాండుగౌడ్ గురువారం మృతుని కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు. వీరితో పాటు మండల పార్టీ ఉపాధ్యక్షుడు కృష్ణాగౌడ్, నాయకులు చెక్కలి చంద్రం, బోయిని ఆంజనేయులు, మ్యాకల శ్రీనివాస్, మంగలి గురువయ్య, రమేష్, రాజు, దండు లక్ష్మయ్య, నరిగె రమేష్, దండు మహేష్, శంకర్, బాలస్వామి ఉన్నారు.

## మట్టి గణపతికి ఎంపిపి ప్రత్యేక పూజలు

**మర్కుక్, సెప్టెంబర్ 1 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని పాములపర్తి రామాలయంలో ఏర్పాటు చేసిన మట్టి గణపతికి ఎంపిపి పాండుగౌడ్, నాచారం ఆలయ చైర్మన్ హరిపంతులు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి గణపతులను ప్రతిష్టించి పూజలు చేస్తే ఎంతో బాగుంటుందని వారు తెలిపారు. నవరాత్రి ఉత్సవాలు పూర్తయ్యే వరకు నియమనిష్టలతో గణపతికి ప్రత్యేక పూజలు నిర్వహించాలని ఈ సందర్భంగా మండల ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు పిట్ల సత్యనారాయణ, శ్యాంసుందర్‌గుప్త, వార్డు సభ్యులు గణేష్, వెంకట్‌రెడ్డి, మేకల శ్రీనివాస్, జుట్టు సుధాకర్, భానుప్రసాద్‌రెడ్డి, బాలస్వామి, దొండ చారి, నర్సింహ్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

**అక్కన్నపేట, సెప్టెంబరు 1, ప్రభాతవార్త :** మండలంలోని మల్చేరు తండా గ్రామ పంచాయతీ పరిధిలోని నర్సింగ్‌తండాకు చెందిన భూక్య లచ్చిరాం, మాలోతు దేవ్‌నాయక్‌లు ఇటీవల మృతి చెందగా విషయం తెలుసుకున్న హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే అల్గిరెడ్డి ప్రవీణ్‌రెడ్డి గురువారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా మృతుల కుటుంబ సభ్యులను వారి మృతికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. పరాయర్శించిన వారిలో పార్టీ అక్కన్నపేట మండల అధ్యక్షుడు జంగపల్లి ఐలయ్య, హుస్నాబాద్ మండల అధ్యక్షుడు బంక చందు, ఎస్టి సెల్ అధ్యక్షుడు భీక్య, పార్టీ నాయకులు మహేందర్‌రెడ్డి, పర్శరాములు, దామోదర్, బండి కుమార్, రమేష్‌నాయక్, గోపాల్, మున్ని, కమల్, నాని, రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

**కట్కూర్‌లో...**

మండంలోని కట్కూర్ గ్రామంలో ఇటీవల మృతి చెందిన మారేపల్లి రవీందర్, కొండ లక్ష్మిల కుటుంబ సభ్యులను గురువారం హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే అల్గిరెడ్డి ప్రవీణ్‌రెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా వారి మృతికి గల కారణాలు కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. పరామర్శించిన వారిలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఐలయ్య, హుస్నాబాద్ మండల అధ్యక్షుడు బంక చందు తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు వరం కళ్యాణలక్ష్మీ పథకం : ఎమ్మెల్యే

**బెజ్జంకి, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త :** పేదలకు వరం కళ్యాణలక్ష్మీ పథకమని ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ అన్నారు. గురువారం మండలంలోని గుండారం, చీలాపూర్, చీలాపూర్‌పల్లి, పోతారం, బెజ్జంకి, దాచారం గ్రామాల్లో వేకవజామున పర్యటించి పలువురు కళ్యాణలక్ష్మీ లబ్ధిదారులకు చెక్కులు, చీరెలను కానుకగా అందజేశారు. ఈసందర్భంగా అయన మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా సిఎం కెసిఆర్ పేదింటి అడ బిడ్డల పెళ్లిల కోసం కళ్యాణ లక్ష్మీ, షాదిముబారక్ పథకాలను అమలు చేస్తున్నారని తెలిపారు. సిఎం కెసిఆర్ పేదల కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో ఎంపిపి లింగాల నిర్మల, ఎఎంసి చైర్మన్ కచ్చు రాజయ్య, మండల కో-అప్షన్ సభ్యులు, టిఆర్‌ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పాకాల మహిపాల్‌రెడ్డి, సర్పంచ్‌లు చెట్టి లావణ్య, రాగుల మొండయ్య, ఎర్రవెల్లి మమత, జేరిపోతు రజిత, పెంటమీది శ్రీనివాస్‌గౌడ్, ఎంపిటిసిలు, నాయకులు శ్రీనివాస్‌గుప్తా, తిరుపతి, లక్ష్మణ్, శ్రీనివాస్, బోనగిరి శ్రీనివాస్, దీటి రాజు, బాలనర్సు, వంగల నరేష్, బిగుల్ల మోహన్, దేవయ్య తదితరులు పాల్గొన్నారు.

## పిఆర్‌టియు ఆధ్వర్యంలో నిరసన

**మిరుదొడ్డి, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త:** మండల కేంద్రంలో గురువారం పిఆర్‌టియు ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజన విరామ సమయంలో పెన్షన్ విద్రోహ దినాన్ని పురస్కరించుకొని సిపిఎస్ రద్దుచేయాలని డిమాండ్ చేస్తూ నల్ల బ్యాడ్జిలు ధరించి నిరసన వ్యక్తంచేశారు. ఈ మేరకు తహశీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో పిఆర్‌టియు నేత సిద్ది వెంకటేష్, ఉపాధ్యాయులు పేల రవి, కొండం శ్రీకాంత్‌రెడ్డి, సౌజన్య తదితరులు పాల్గొన్నారు.



తహసీల్దార్ కార్యాలంలో వినతిపత్రం అందిస్తున్న పిఆర్‌టియు నేతలు


సంబరాలు చేసుకుంటున్న ఆస్పత్రి బాధ్యుల దృశ్యం

## మొగుడంపల్లి పిహెచ్‌సికిఎన్ కాస్ గుర్తింపు

**సంగారెడ్డి (మొగుడంపల్లి), సెప్టెంబరు 1, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన మొగుడంపల్లి గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి జాతీయ నాణ్యత ప్రమాణాల గుర్తింపు ఎన్కాస్ సర్టిఫికెట్ వరించింది. జూన్, జులై మాసాల్లో రెండు దఫాలుగా ఎన్కాస్ బృంధం మొగుడంపల్లి పిహెచ్‌సిని తనిఖీ చేశారు. ఈ సందర్బంగా ఎనిమిది అంశాలు సర్వీస్ ప్రొవిజన్ పేషంట్ రైట్స్ ఇన్పుట్ సర్వీస్, ఇన్ఫెఎన్ కంట్రోల్ క్వాలిటీ మేనేజ్‌మెంట్ క్లినికల్ సర్వీస్ తదితర అంశాలపై అందిస్తున్న సేవలను గుర్తించి జాతీయ నాణ్యత ప్రమాణాల సర్టిఫికెట్ అందచేశారు. ఈసందర్బంగా పిహెచ్‌సి డాక్టర్ సీతారాం రాజు మాట్లాడుతూ ఆస్పత్రికి జాతీయ పురస్కారం అందించడం ఆనందంగా ఉందన్నారు. ఆస్పత్రికి జాతీయస్థాయి గుర్తింపుతో ప్రతి సంవత్సరం 3లక్షల రూపాయల చొప్పున మూడు సంవత్సరాల పాటు ప్రభుత్వం నిధులను విడుదల చేస్తుందని ఆనందం వ్యక్తం చేశారు. అదనపు నిధులతో ఆస్పత్రిలో మరిన్ని మెరుగైన సేవలు అందించే అవకాశం ఉంటుందన్నారు.

## 868 మందికి ఆసరా పెన్షన్ పంపిణీ

**కంది, సెప్టెంబరు 1, ప్రభాతవార్త:** మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన 57 సంవత్సరాలు నిండిన అర్హులైన 868 మందికి ఆసారా పెన్షన్‌లు మంజూరు అయ్యాయి. లబ్దిదారులకు ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు మంజూరు పత్రాలను పంపిణి చేశారు. ఈ సందర్బంగా మంత్రి హరీష్‌రావు మాట్లాడుతూ దేశంలోని ఏ రాష్ట్రంలో కూడా 2016 రూపాయల పెన్షన్‌లు అందించడం లేదని, ఒక్క తెలంగాణలోనే ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు 2016 రూపాయలను అందిస్తూ వృద్దులకు అసరాగా ఉంటున్నారని ఆనందం వ్యక్తం చేశారు. తెలంగాణకు 50 కిలోమీటర్ల దూరంలో ఉన్న డబుల్ ఇంజన్ ప్రభుత్వం కర్ణాటకలో కేవలం 6వందల రూపాయలను అందిస్తున్నారని గుర్తు చేశారు. ప్రజల మన్ననలు పొందుతున్న తెలంగాణ ప్రభుత్వంపై కేంద్ర శాతకన్ను ప్రదర్శిస్తూ ఉచిత పథకాలను రద్దు చేస్తామనడం విడ్డూరంగా ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఆసరా పెన్షన్ దారులకు కొత్తకార్డులు మంజూరు చేయనున్నట్లు ప్రకటించారు. కార్యక్రమంలో టిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు చింత ప్రభాకర్, అదనపు కలెక్టర్ రాజర్షీ షా, కంది సర్పంచ్ విమల వీరేశం, జడ్పిటిసి కొండల్‌రెడ్డి, ఎంపిపి సరళ పుల్లారెడ్డి, ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, టిఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన చికిత్సలు అందించాలి


నిరసన తెలుపుతున్న బీఎస్పీ నాయకులు

**నారాయణఖేడ్, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త:** ప్రభుత్వ ఆసుపత్రుల్లో సరైన వైద్యం అందించి పేద ప్రజలను ఆదుకోవాలని సంగారెడ్డి జిల్లా బీఎస్పీ అధ్యక్షులు అలిగే జీవన్‌కుమార్ అన్నారు. గురువారం నారాయణఖేడ్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి ముందు నిరసన వ్యక్తం చేస్తూ ఆందోళన వ్యక్తం చేశారు. గత రెండు రోజుల క్రితం ఇబ్రాహీంపట్నం ప్రభుత్వ ఆసుపత్రిలో 34 మంది కుటుంబ నియంత్రణ ఆపరేషన్ కోసం వచ్చారు. కుటుంబ నియంత్రణ ఆపరేషన్ నిర్వహించిన అనంతరం నలుగురు మహిళలు మరణించడం పట్ల ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జీవన్‌కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రుల్లో డాక్టర్లు తమ ఇష్టానుసారంగా వ్యవహరిస్తు పేద ప్రజల ప్రాణాలతో చేలగాటం ఆడుతున్నారన్నారు. వైద్య ఆరోగ్య శా ఖ మంత్రి వెంటనే స్పందించి డాక్టర్లపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. చనిపోయిన మహిళ కుటుంబాలకు ప్రభుత్వం తరపున రూ.50 లక్షల ఎక్స్‌గ్రేషియా వారి కుటుంబ సభ్యులకు ప్రభుత్వ ఉద్యోగం కల్పించి వారి కుటుంబాలకు ప్రభుత్వం మూడేకరాల భూమిని కేటాయించాలని ఆయన ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.అనంతరం ఆర్డీఓ కార్యాలయం వరకు ర్యాలీగా వచ్చి ఆర్డీఓకు వినతి పత్రం అందజేశారు. బీఎస్పీ నారాయణఖేడ్ ఇంచార్జి నాయకులు పండరి, మనూరు మండల కన్వీనర్ అనుముల తుకారాం, నాగల్‌గిద్దా శంకర్, అశోక్, జీవన్, వెంకట్‌రావు, సాయిలు, కృష్ణ, మధు, సెక్టారు కమిటీ బూత్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## నిందితుడి రిమాండ్


వివరాలు వెల్లడిస్తున్న పోలీసులు

**సంగారెడ్డి టౌన్, సెప్టెంబరు 1, ప్రభాతవార్త:** చెడు వ్యసనాలకు అలవాటు పడి చేసిన అప్పులు తీర్చేందుకు నమ్మిన వారి ఇంట్లోనే దొంగతనం చేసి దొరికిపోయిన వ్యక్తిని గురువారం రిమాండ్‌కు తరలించిన సంఘటనకు సంబంధించి పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. ఉన్నత విద్యను (బి.టెక్) అందుకుంటున్న తరుణంలో మల్కాజిగిరి హైద్రాబాద్‌కు చెందిన మర్రపు శ్రీసాయి(29) నర్సాపూర్‌లో బిటెక్ చదువుకుంటూ చెడు అలవాట్లకు (మద్య తాగడం,క్రికెట్ బెటింగ్, హార్స్ రైడింగ్,బెట్టింగ్,ఆన్‌లైన్ గేమింగ్ లాంటివి) బానిస కావడంతో తాహతుకు మంచి 5లక్షల రూపాయల వరకు అప్పులు చేశాడు. రుణ దాతల ఒత్తిడి అధికం కావడంతో ఇంట్లో ఉండకుండా తన స్నేహితుడైన శ్రీధర్ వద్దకు వచ్చి వారి ఇంట్లో ఉంటున్నాడు. ఆగస్టు 19వ తారీఖున శ్రీధర్ కుటుంబ సభ్యులు ఓ శుభకార్యానికి వెళ్లిపోగాశ్రీదర్ నిద్రిస్తున్న తరుణంలో ఇంట్లో దాచిన 19 తులాల 6 గ్రాముల బంగారు ఆభరణాలను దోచుకుని వెళ్లిపోయాడన్నారు. ఆగస్టు 31వ తేదీన ఉదయం 9.30 గంటల ప్రాంతంలో బిహెచ్ఇఎల్ లింగంపల్లి గుల్ మోనార్ పార్కు సమీపంలో పట్టణ ఇన్స్‌పెక్టర్ రమేష్ తన సిబ్బందితో కలిసి నిందితుడిని అదుపులోకి తీసుకుని రాణాకు తరలించి రిమాండ్‌కు పంపారు. వ్యక్తిని అరెస్టు చేసిన ఎస్ఐ రమేష్, క్రైమ్ కానిస్టేబుల్ అన్వర్, శంకర్‌లను సంగారెడ్డి డిఎస్పి రవీందర్‌రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు.

### చలనచిత్రం ప్యానెల్ చర్చల ప్రదర్శనతో ముగింపు

మౌలానా ఆజాద్ జాతీయ ఉర్దూ విశ్వవిద్యాలయంలోని ఆడిటోరియంలో జరిగిన విభజన భయానక స్మృతిదినం సందర్భంగా కేంద్ర సాంస్కృతిక మంత్రిత్వ శాఖ,ఇందిరాగాంధీ నేషనల్ సెంటర్ ఫర్ ది ఆర్ట్స్ చిత్ర ప్రదర్శన ముగింపు సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం ముగింపు సమావేశంలో ప్రముఖ చిత్ర నిర్మాతలు చంద్రప్రకాష్ ద్వివేది డా. సచ్చిదానంద్‌జోషి, అనురాగ్‌పునేతా, మీడియా కంట్రోలర్ ఐజీఎన్ సీఏ హాజరయ్యారు. ఐజీఎన్ సీఏ సభ్య కార్యదర్శి సచ్చిదానంత్ జోషి విభజన నేపథ్యంలో కొన్ని సంబంధిత సమస్యలను లేవనెత్తారు. అలాగే అతిథికి, ప్రేక్షకులకు ఐజీఎన్‌సీఏ మీడియా కంట్రోలర్ అనురాగ్ సునేతా కృతజ్ఞతలు తెలిపారు.


ఆసరా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో మాట్లాడుతున్న మంత్రి హరీష్‌రావు

# సీఎం కేసీఆర్‌ను ఆశీర్వదించండి

**మంత్రి తన్నీరు హరీష్ రావు**

**సంగారెడ్డి, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త:** గోదవరి జలాలతో సంగమేశ్వర్ లిఫ్ట్ ఇరిగేషన్ పథకం ద్వారం మునిపల్లి మండలంలోని భూములు శాస్యశ్యామలం అవుతాయని మంత్రి తన్నీరు హరీష్ రావు అన్నారు. గురువారం మునిపల్లి మండలం కొంకోల్ గ్రామంలోని అభిషేక్ ఫంక్షన్‌హాల్‌లో నూతనంగా మంజూరైన రాయికోడ్, మునిపల్లి మండలాల ఆసరా పెన్షన్‌ల కార్యక్రమానికి మంత్రి హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ టీడీపీ హయంలో 75 రూపాయలు ఉన్న పిన్షన్ కాంగ్రెస్ ప్రభుత్వం రెండువందల రూపాయలను కొంతమందికే ఇచ్చేదని, తెరాసా ప్రభుత్వం ఏర్పడిన 7 సంవత్సరాలలో 1000 రూపాయల నుండి 2016 రూపాయల పెన్షన్‌ను బీడీ కార్మికులకు, వికలాంగులకు, ఒంటరి మహిళలకు, చేనేత కార్మికులకు, ఎయిడ్స్ బాధితులకు ఇలా 25 లక్షల నుండి 45 లక్షల మందికి పెన్షన్ ఇస్తున్న ఏకైన రాష్ట్రం తెలంగాణనే అని మంత్రి పేర్కొన్నారు. స్థానిక ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ కృషివలన నియోజకవర్గానికి రోడ్ల మరమ్మత్తు కోసం 70 కోట్లు మంజూరు చేశామని, త్వరలో పనులు ప్రారంభిస్తామని అన్నారు. జెడ్పిచైర్‌పర్సన్ మంజుశ్రీజైపాల్‌రెడ్డి, మునిపల్లి మండల జెడ్పిటీసీ పైతర మీనాక్షిసాయికుమార్, రాయికోడ్ మండల జెడ్పీటీసీ మల్లికార్జున్ పాటీల్, మునిపల్లి మండల తెరాసా సీనియర్ నాయకులు సాయికుమార్ లు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు రాజర్షి షా, వీరారెడ్డి, మునిపల్లి మండల తాహసిల్దార్ ప్రవీణ్ కుమార్, ఎంపిడీవో రమేశ్‌చంద్ర కులకర్ణి, ఎంపీపీ శైలజశివశంకర్, జెడ్పీటీసీ పైతర మీనాక్షిసాయికుమార్, రాయికోడ్ తాహసిల్దార్ రాజయ్య, ఎంపిడీవో వెంకటేశం, రాయికోడ్ ఎంపీపీ మమతఅశోక్, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, తెరాసా నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలి

**జోగిపేట,సెప్టెంబర్ 1,ప్రభాతవార్త:** సిపిఎస్ విధానాన్ని నిరసిస్తూ పిఆర్‌టియు ఆధ్వర్యంలో గురువారంనాడు పిఆర్‌టియు ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. మండలంలోని సుమారు మూడు వందల మంది ఉపాధ్యాయులు ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ మేరకు అందోలు తహశీల్దారుకు మెమోరాండం అందచేసి పాత పెన్షన్ విధానాన్ని తిరిగి అమలులోకి తీసుకురావాలని కోరారు. ఈ సందర్భంగా పిఆర్‌టియు టిఎస్ అధికార మాస పత్రిక పంచాయితీరాజ్ ఉపాధ్యాయ సంపాదక వర్గ సభ్యులు మాణయ్య మాట్లాడుతూ 2004 సెప్టెంబర్ 1 తరువాత నియమితులైన ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయులకు కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని అమలు చేశారని తెలిపారు. అందోలు మండల పిఆర్‌టియు అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు నరోత్తం, రాజమల్లు, అసోసియేట్ అధ్యక్షులు జి.అనిల్‌కుమార్, మండల కార్యవర్గ సభ్యులు మహేష్‌చారి, అల్లె మహెందర్, సంతోష్, వీరేశం తదితరులు పాల్గొన్నారు.

## ఆసరాపెన్షన్లు, కళ్యాణలక్ష్మి,షాదీముభారక్ చెక్కుల పంపిణీ

**అమీన్‌పూర్, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త:** నిరుపేదలకు అండగా ముఖ్యమంత్రి కేసిఆర్ నిలుస్తున్నారని అమీన్‌పూర్ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి అన్నారు. మున్సిపల్ పరిధిలోని వివిధ కాలనీలకు చెందిన లబ్దిదారులకు మంజూరైన కళ్యాణలక్ష్మి, షాదీ ముభారక్ చెక్కులను గురువారం అమీన్‌పూర్ మండల రెవెన్యూ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో శాసనసభ్యులు గూడెం మహిపాల్‌రెడ్డితో కలిసి పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి దేవనందం, జడ్‌పిటిసి సుధాకర్‌రెడ్డి, వైస్ చైర్మన్ నరసింహగౌడ్, తహసీల్దార్ విజయ్‌కుమార్, ఆయా వార్డుల కౌన్సిలర్లు కృష్ణ, కల్పన ఉపేందర్‌రెడ్డి, చంద్రకళ గోపాల్, రాజు పాల్గొన్నారు.

## నేడు మండల సర్వసభ్య సమావేశం

**సంగారెడ్డి (మొగుడంపల్లి), సెప్టెంబరు 1, ప్రభాతవార్త:** నియోజకవర్గంలోని మొగుడంపల్లి మండల సాధారణ సర్వసభ్య సమావేశాన్ని ఈ నెల 2వ తారీఖున నిర్వహిస్తున్నట్లు మండల అభివృద్ధి అధికారి మహేష్ ఒక ప్రకటనలో పేర్కొన్నారరు. ఉదయం 11.30 గంటలకు ఎంపిపి అధ్యక్షురాలు ప్రియాంకగుండారెడ్డి అధ్యక్షతన నిర్వహించే సమావేశానికి మండల సభ్యులు హాజరుకావాలని, ఆయా శాఖల అధికారులు తమ శాఖకు సంబందించిన పూర్తి వివరాలతో సమావేశానికి విధిగా హాజరుకావాలని సూచించారు.

## జిన్నారంలో ఉచిత పశువైద్య శిబిరం

**జిన్నారం, సెప్టెంబరు 1, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన జిన్నారం పంచాయితీ పరిధిలోని పెద్దమ్మ గూడెం గ్రామంలో నిర్వహించిన ఉచిత పశువైద్య శిబిరాన్ని రైతులు సద్వినియోగం చేసుకున్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎంపిటిసి సభ్యులు వెంకటేశం గౌడ్ రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ మూగజీవాలు ఆరోగ్యంగా, బలంగా ఉంటేనే రైతులు ఆర్థికంగా స్థిరపడే అవకాశాలు ఉంటాయని, అందుకు రైతులు గ్రామాల్లో నిర్వహించే ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పశువైద్యాధికారి డాక్టర్ చైతన్య, వైద్య సిబ్బంది, ఉప సర్పంచ్ సంజీవ, వార్డు సభ్యులు గొర్ల శ్రీనివాస్ యాదవ్, శ్రీధర్‌గౌడ్, మాజీ ఎంపిటిసి సభ్యులు శ్రీనివాస్‌రెడ్డి, మండల యాదవ సంఘం అధ్యక్షులు ఎల్లన్న గారి వెంకటేశ్ యాదవ్, ఆత్మ కమిటి డైరెక్టర్ దుబ్బాక మహేష్, నాయకులు గొర్ల చిన్న శ్రీనివాస్‌యాదవ్, మంద రమేష్, బ్రహేందర్ గౌడ్, శ్రీనివాస్‌గౌడ్, నరసింహారావు, నిఖిల్‌గౌడ్,పి మహేష్ యాదవ్, రైతులు వీరయ్య యాదవ్, ముత్యాలుయాదవ్, అంజయ్య యాదవ్, అంతయ్య యాదవ్ బాలు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## సిపియస్ వద్దు-పాత పెన్షన్ విధానమే ముద్దు

**-పిఆర్‌టియు మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు**

**మనూర్, సెప్టెంబరు 1, ప్రభాతవార్త:** సిపియస్ విధానాన్ని రద్దు చేస్తూ పాత పెన్షన్ విధానాన్ని పునరుద్దరించాలని డిమాండ్ చేస్తూ ఉపాధ్యాయుఉల నల్లబ్యాడ్జీలు ధరించి విధులకు హాజరయ్యారు. గురువారం మండల కేంద్రమైన మనూర్‌లోని రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్‌కు వినతి పత్రం అందచేశారు. ప్రభుత్వం అమలు చేస్తున్న కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానంతో ఉద్యోగ, ఉపాధ్యాయులకు తీవ్రంగా నష్టాలకు గురవుతున్నామని విచారం వ్యక్తం చేశారు. పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు.

## సదాశివపేట బస్టాండ్‌ను తనిఖీ చేసిన ఆర్ఎం

**సంగారెడ్డి, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త:** సదాశివపేటలో నూతనంగా బస్టాండ్‌ను నిర్మించినప్పటికి రోడ్డు ఇతరత్ర సమస్యలు ఉత్పన్నమైనందున పరిశీలించడానికి మెదక్ రిజినల్ మేనేజర్ సుదర్శన్ సదాశివపేట బస్టాండ్‌ను గురువారం నాడు సాయత్రం ఆకస్మికంగా తనిఖీలు చేశారు. బస్టాండ్ పరిసరాలలో నిబంధనలు విరుద్ధంగా నిలుపుతున్న వాహనాలపై చర్యలు తీసుకోవాలని అక్కడ పార్కింగ్ యాజమాని సంగమేశ్వర్‌కు సూచించారు. పాదాచారులు బస్టాండ్‌లోకి రావడానికి అక్కడ మురికికాలువపై పైకప్పు వేయించాలని, వర్షపునీరు కాలువలోకి వెళ్ళేవిధంగ చూడాలని డీఈ మనోహర్‌కు ఆదేశించారు. బస్సుపాస్ పురోగతి గురించి ఇంఛార్జ్ సాయి ని అడిగి తెలుసుకున్నారు. బస్టాండ్‌లో ప్రయాణీకులు కూర్చునే ప్రాంతంలోని పరిసరాలను శుభ్రంగా ఉంచాలని మెయింటనెన్స్ చేసే ముఖేష్ ను ఆదేశించారు. ఆర్ఐం సుదర్శన్ వెంట డీఈ మనోహర్, కంట్రోలర్ ప్రకాష్, బస్‌పాస్ కౌంటర్ ఇంఛార్జ్ సాయి, కర్గో ఇంఛార్జ్ రవి ఉన్నారు.

## నిరుపేదలకు అండగా టిఆర్ఎస్ ప్రభుత్వం

**-మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి**

**అమీన్‌పూర్, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త:** నిరుపేదలకు అండగా ముఖ్యమంత్రి కేసిఆర్ నిలుస్తున్నారని అమీన్‌పూర్ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి అన్నారు. మున్సిపల్ పరిధిలోని వివిధ కాలనీలకు చెందిన లబ్దిదారులకు మంజూరైన కళ్యాణలక్ష్మి, షాదీ ముభారక్ చెక్కులను గురువారం అమీన్‌పూర్ మండల రెవెన్యూ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో శాసనసభ్యులు గూడెం మహిపాల్‌రెడ్డితో కలిసి పంపిణి చేశారు. ఎంపిపి దేవనందం, జడ్‌పిటిసి సుధాకర్‌రెడ్డి, వైస్ చైర్మన్ నరసింహగౌడ్, తహసీల్దార్ విజయ్‌కుమార్, ఆయా వార్డుల కౌన్సిలర్లు కృష్ణ, కల్పన ఉపేందర్‌రెడ్డి, చంద్రకళ గోపాల్, రాజు, నవనీత జగదీష్, కోఆప్షన్ సభ్యులు తలారి రాములు,వార్డు ఆఫీసర్ మాధురి, కాలనీవాసులు, టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జగదీశ్వరి మాతకు ఘన సన్మానం

**న్యాల్‌కల్, సెప్టెంబరు 1, ప్రభాతవార్త:** మహాయోగిని శ్రీశ్రీశ్రీ జగదీశ్వరి మాతను మండల కేంద్రమైనలో బుధవారం ఘనంగా స్వాగతం పలికి సన్మానించారు. మండల కేంద్రమైన ఝరాసంగంలో పార్వతీదేవి సమేతంగా కొలువున్న శ్రీకేతకి సంగమేశ్వర స్వామి వారికి దర్శించుకునేందుకు న్యాల్‌కల్ మీదుగా వెళుతున్న విషయాన్ని తెలుసుకున్న న్యాల్‌కల్ గ్రామ భక్తులు గ్రామంలోని శ్రీసాయిబాబ ఆలయంలో అమ్మవారికి స్వాగతం పలికి పాద పూజలు చేసి శాలువాలతో సన్మానించి ఆశీర్వచనాలు అందుకున్నారు.

## పాఠశాలలో విద్రోహ దినోత్సవం

**-నల్ల బ్యాడ్జీలు ధరంచి ఉపాధ్యాయుల నిరసన**

**రాయికోడ్, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన రాయికోడ్‌తో పాటు మండలంలోని ఆయా గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయులు గురువారం విద్రోహ దినంగా నిరసన వ్యక్తం చేశారు. యుఎస్‌పిసి ఉపాధ్యాయ సంఘం పిలుపు మేరకు ఉపాధ్యాయులు నల్లబ్యాడ్జీటు ధరంచి భోజన విరామ సమయంలో ఉపాధ్యాయులు నిరసన వ్యక్తం చేశారు. మండల కేంద్రమైన రాయికోడ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బోధన, బోధనేతర సిబ్బంది భోజన విరామసమయంలో నల్లబ్యాడ్జీటు ధరించి నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర టిపిటిఎఫ్ అధ్యక్షులు వై అశోక్‌కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా అశోక్‌కుమార్ మాట్లాడుతూ సిపిఎస్‌ను రద్దు చేసి ఓపిఎస్‌ను అమలు చేయాలని డిమాండ్ చేశారు. టిపిటిఎఫ్ రాయికోడ్ మండల అధ్యక్షులు కె చంద్రశేఖర్, ఖైరాత్ అలీ,రవీందర్, నాగేష్‌కుమార్, భీయ్య, కిషోర్‌కుమార్, జి వేణుగోపాల క్రిష్ణ, గోదావరి,మంజుల,శోభారాణి తదితరులు పాల్గొన్నారు.

## టిఆర్ఎస్ ప్రభుత్వంలోనే అన్ని గ్రామాలు అభివృద్ది

**జహీరాబాద్ శాసనసభ్యులు మాణిక్‌రావు**

**సంగారెడ్డి, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త:** టిఆర్ఎస్ ప్రభుత్వంలోనే తెలంగాణ రాష్ట్రంలోని అన్ని గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయని ఎమ్మెల్యే మాణిక్‌రావు అన్నారు. గురువారం మండలంలోని కృష్ణాపూర్, బిడెకన్నె, చీలెపల్లి, చీలెపల్లితండా గ్రామాలలో 80లక్షల రూపాయల ఎస్‌డిఎఫ్ అభివృద్ధి నిధులతో సిసిరోడ్ల పనులకు ఎమ్మెల్యే మాణిక్‌రావు శంఖుస్థాపన చేశారు. అనంతరం అర్హులైన లబ్దిదారులకు ఆసరా పెన్షన్ దృవ పత్రాలను అందజేశారు.ఆత్మ కమిటి చైర్మన్ పెంటారెడ్డి, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రాచయ్యస్వామి, మాజీ మండల అధ్యక్షులు బొగ్గుల సంగమేశ్వర్, ఎంపిటిసి ఎస్ కె హఫీజ్, సర్పంచుల ఫోరం అధ్యక్షులు జగదీశ్వర్, సర్పంచులు అమర్నాథ్, ఎండి.ఫారుఖ్‌పాటేల్, నాగమ్మ, విజయ్‌కుమార్‌రాథోడ్ పాల్గొన్నారు.

## వడ్డిలోని సమస్యలను పరిష్కరించండి

**న్యాల్‌కల్, సెప్టెంబరు 1, ప్రభాతవార్త:** మండలంలోని వడ్డి గ్రామంలో నెలకొన్న సమస్యలను పరష్కరించాలని గ్రామ యువకులు పంచాయితీ కార్యదర్శికి గురువారం వినతి పత్రం అందచేశారు. గ్రామంలోని పాఠశాల ఆవరణలో గురువారం యువకులు పం చాయితీ కార్యదర్శితో ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. గ్రామంలో అపర రిష్కతంగా ఉన్న సమస్యల పరిష్కారం కోసం చర్యలు తీసుకుంటానని పంచాయితీ కార్యదర్శి హామి చేసినట్లు ఆనందీశ్వర్ పేర్కొన్నారు. కార్యక్రమంలో గ్రామ యవకులు ఉమాకాంత్, ప్రకాశ్, శ్రీకాంత్, మోహన్‌పాటిల్, అలంధార్ పటేల్, సుందర్‌రాజ్, నిఖిల్, రవి, మహేష్ తదితరులు ఉన్నారు.

## సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలి

**నారాయణఖేడ్, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త:** ప్రభుత్వం సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని కోరుతూ నారాయణఖేడ్ ఉపాధ్యాయల సంఘాల పోరాట కమిటీ యుఎస్‌పీసీ ఆధ్వర్యంలో ఖేడ్ అంబేద్కర్ విగ్రహం ముందు ఉపాధ్యాయులు నిరసన వ్యక్తం చేశారు. గురువారం యుఎస్‌పీసీ ఆధ్వర్యంలో అంబేద్కర్ కూడలి వద్ద పెన్షన్ విద్రోహ దినంగా పాటిస్తూ నిరసన తెలిపి ఉపాధ్యాయులు నల్లబ్యాడ్జీలు ధరించి విధులకు హాజరయ్యారు. అనంతరం మధ్యాహ్న భోజన సమయంలో ఆయా పాఠశాలల వద్ద ప్రదర్శనలు నిర్వహించి నిరసనలు తెలిపారు. యుటీఎఫ్ రాష్ట్ర కమిటీ సభ్యులు కాశీనాథ్‌జాదవ్, జిల్లా కార్యదర్శులు మదుపతి నరేష్, ఏసప్ప, యుఎస్ పీసీ నాయకులు అశోక్, శ్రీరామ్‌నాయక్, నాగయ్య, అంజయ్య, సుకుమార్, హరిసింగ్, దేవదానం, రాజుదాస్,పాండు, ప్రతాప్, రాము లు, యోగేష్, సుహసిని తదితరులు పాల్గొన్నారు.

### ఒంటిపై కిరోసిన్ పోసుకుని నిరసన

**సంగారెడ్డి, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త:** సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణంలోని బాలాజీ ఫంక్షన్ హాల్‌లో గురువారం ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మంత్రి తన్నీరు హరీష్‌రావు హజరైయ్యారు. ఈ సందర్భంగా ఎనకపల్లి రోడ్డులో ప్రభుత్వం నిర్మిస్తున్న గోదాం కొరకు ప్రభుత్వం ఇచ్చిన భూమిని 230సర్వేనంబర్‌లో ఒక ఎకరా ఐదు గుంటల భూమిని తీసుకుంటారనే అనుమానంతో ముందే తెచ్చుకున్న కిరోసిన్ ఒంటిపై పోసుకుని నిరసన తెలిసిన వడ్డే శ్రీనివాస్‌ను పోలీసులు స్టేషన్‌కు తరలించారు.

## సీపీఎస్ అంతం.. పీఆర్టీయు పంతం

**సీపీఎస్ రద్దు కోరుతూ నల్ల బ్యాడ్జీలతో నిరసన తహసిల్దార్‌కు వినతి**

**సంగారెడ్డి మున్సిపాలిటీ, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త:** కంట్రిబ్యూటరీ పెన్షన్ (సీపీఎస్)కు వ్యతిరేకంగా పీఆర్టీయు రాష్ట్ర, జిల్లా శాఖల పిలుపు మేరకు గురువారం పీఆర్టీయు సంగారెడ్డి రూరల్, అర్బన్ శాఖ ఆధ్వర్యంలో మండలంలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు అందరూ విధులకు హాజరై నల్ల బ్యాడ్జీలతో సీపీఎస్ అంతం చేయాలని, పాత పెన్షన్ పునరుద్ధరణ చేయాలని నిరసన వ్యక్తం చేశారు. అనంతరం స్థానిక సంగారెడ్డి మండల డిప్యూటీ తాహసిల్దార్ ఎండీ సాదత్ కు పీఆర్‌టియు సంగారెడ్డి మండల శాఖ (రూరల్, అర్బన్) ఆధ్వర్యంలో వినతిపత్రాలను అందజేయడం జరిగింది. ఈ నిరసన కార్యక్రమంలో పీఆర్టీయు సంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి టి మదన్ గోపాల్ పీఆర్టీయు సంగారెడ్డి మండల రూరల్ శాఖ అధ్యక్షుడు పి రామకృష్ణారెడ్డి ప్రధాన కార్యదర్శి హెచ్ శ్రీనివాస్, పీఆర్టీయు అర్బన్ శాఖ అధ్యక్షుడు వెంకటకృష్ణ, ప్రధాన కార్యదర్శి విజయభాస్కర్, రాష్ట్ర, జిల్లా, నాయకులు మనోహర్, ప్రశాంత్, గోపాల్, శివకుమార్, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

### కంగ్టిలో..

**కంగ్టి, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త:** కంగ్టి మండల పరిధిలోని ప్రాథమికోన్నత పాఠశాలలో కాంప్లెక్స్ సమావేశం నిర్వహించుకొని సిపిఎస్ రద్దు దినోత్సవాన్ని ఉపాధ్యాయులు పెన్షన్ విద్రోహదినం సందర్భంగా నల్లబ్యాడ్జీలతో విధులకు హాజరై నిరసన తెలిపారు. భోజన విరామ సమయంలో వారి వారి పాఠశాలల్లో ప్రదర్శనలు నిర్వహించి నిరసన తెలిపారు. అదేవిధంగా రోడ్డుపై ఉపాధ్యాయులు నిరసనలు తెలుపుతూ డిప్యూటీ తాహసిల్దార్ హైమద్ కు మెమోరాండం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పిఆర్‌టియు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు కిఫాయత్ అలీ మాట్లాడుతూ పాత పెన్షన్ విధానాన్ని అమలు చేసి, ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి సంతోష్, మండల అధ్యక్షులు సంగ్‌శెట్టి, గౌరవ అధ్యక్షులు రమేష్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి శంషోద్దీన్, ఆయా పాఠశాలల ఉపాధ్యాయుల పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఎడ్యుకేషన్ కిడ్స్ పంపిణీ

**సంగారెడ్డి మున్సిపాలిటీ, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త:** సెప్టెంబర్ 1, గురువారం నాడు సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం కోనంపేట గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడానికి ఎంపీపీఎస్ పాఠశాలలో పార్కర్ హనీఫిన్ ఇండియా వార సహకారంతో మెడ్వాన్ స్వచ్ఛంద సంస్థ వారు ఎడ్యుకేషన్ కిడ్స్ సరఫరా చేయడం జరిగింది. స్కూల్ బ్యాగ్, బుక్స్, బెల్ట్, టై, షూస్, కంపాస్ పెన్ పెన్సిల్ వంటి వస్తువులు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మెడ్వాన్ డైరెక్టర్ హెచ్ మధుసూదన్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేయుటకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో దేహదపడుతాయన్నారు. గ్రామంలోని పిల్లలందరూ ప్రభుత్వ పాఠశాలలో చదువుకోవాలని మా యొక్క ముఖ్య ఉద్దేశమని అన్నారు. ఈ విధంగ పాఠశాలలో సంఖ్య పెరగాలని కోరుకుంటున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మెడ్వాన్ డైరెక్టర్ హెచ్ మధుసూదన్‌రెడ్డి, సిడబ్లూసి మెంబర్ జి వెంకటేశం, కోనంపేట ఎంపీపీఎస్ పాఠశాల హెచ్ఎం నాగరత్న మాల, ఉపసర్పంచ్ ధనలక్ష్మి, చైల్డ్‌లైన్ కో-ఆర్డినేటర్ మహాజీబ్ (సమీర్) వార్డు మెంబర్ స్వప్న తదితరులు పాల్గొన్నారు.

## నల్లబ్యాడ్జీలతో పీఆర్‌టియు నాయకుల నిరసన

**అల్లాదుర్గం, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త:** సిపిఎస్ విద్రోహదినంగా సెప్టెంబర్ 1న పాటించాలని అల్లాదుర్గం టీఎస్‌పీఆర్‌టియు రాష్ట్ర, జిల్లా శాఖలు ఇచ్చిన పిలుపు మేరకు గురువారం నాడు అల్లాదుర్గం మండల పీఆర్‌టియు శాఖ ఆధ్వర్యంలో స్థానిక తాహసిల్దార్ తులసీరామ్ కు మెమోరాండం అందజేసి తమ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పీఆర్‌టియు మండల అధ్యక్షకార్యదర్శులు పి జనార్ధన్, డి రాంజా నాయక్ లు మాట్లాడుతూ సిపిఎస్ విధానాన్ని రద్దు చేస్తూ పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని ప్రభుత్వానికి వారు డిమాండ్ చేశారు. ప్రభుత్వం అనుసరిస్తూన్న సిపిఎస్ విధానం వల్ల ఉద్యోగ ఉపాధ్యాయులు తీవ్ర నష్టాలకు గురిచేస్తున్నందున ఇట్టి విధానాన్ని రద్దుపరుస్తు, పాత పెన్షన్‌ను పునరుద్ధరించాలని డిమాండ్లతో కూడిన మెమోరండాన్ని తాహసిల్దార్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో పిఆర్‌టియు నాయకులు పి కిష్టయ్య, అశోక్ (పిఈటీ), సత్యనారాయణ, నాగభూషణం, అలీమ్, నామ్య, దుర్గప్రసాద్, దేవిసింగ్, విఠల్ తదితరులు పాల్గొన్నారు.

### ఎమ్మెల్యేను పరామర్శిస్తున్న టీఆర్ఎస్ నాయకులు

**సంగారెడ్డి, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త:** గుమ్మడిదల మండలం కేంద్రానికి చెందిన టీఆర్ఎస్ సీనియర్ నాయకులు సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ గోవర్ధన్‌రెడ్డి నాయకులతో కలిసి గురువారం రోజున ఈటల రాజేందర్ తండ్రి గతకొన్ని రోజులు క్రితం చనిపోయిన సందర్భంగా వారి గృహంలో ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ ను కలిసి పరామర్శించడం జరిగిందని వారు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టీఆర్ ఎస్ పార్టీలో ఉన్నప్పుడు కలిసి పనిచేశామని మంచి సన్నిహితంగా ఉండేవారమని గుర్తుచేసుకున్నారు. మాజీ మంత్రివర్యులు ప్రస్తుత శాసనసభ్యులు రాజేందర్ తండ్రి మరణంపై తీవ్ర దిగ్భ్రాంతి చెందామని అన్నారు. గుమ్మడిదల ఉప సర్పంచ్ మొగులయ్య, పొన్నాల శ్రీనివాస్‌రెడ్డి, తుడుం శ్రీనివాస్, నల్తూరి, యాదగిరి, దాసరి మల్లేష్ లు పాల్గొన్నారు.


బొల్లారంలో వినాయక మండపాన్ని ప్రారంభిస్తున్న కౌన్సిలర్ చంద్రారెడ్డి దృశ్యం

## ఘనంగా గణపయ్యకు పూజలు

**పటాన్‌చెరువు, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త:** ప్రథమ పూజలందుకునే పార్వతీదేవి తనయుడు బొజ్జ గణపయ్య నవ రాత్రులను పురష్కరించుకుని పట్టణంలోని ఆయా వార్డులలో అందంగా అలంకరించిన వినాయక మండపాల్లో కొలువుదీరిన లంబోదరుడిని పటాన్‌చెరువు శాసన సభ్యులు గూడెం మహిపాల్‌రెడ్డి దర్శించుకుని పూజా కార్యక్రమాలు నిర్వహించారు. వక్రతుండిడి ఆశీస్సులతో తెలంగాణలోని ప్రజలు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవనం సాగించేలా ఆశీర్వదించాలని మూషికవాహనుడిని వేడుకున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఎమ్మెల్యే వెంట కార్పోరేటర్ మెట్టుకుమార్ యాదవ్, మార్కెట్ కమిటి చైర్మన్ విజయ్‌కుమార్, టిఆర్ఎస్ నాయకులు గూడెం మధుసూధన్‌రెడ్డి, అఫ్జల్ తదితరులు ఉన్నారు.

### నాగల్‌గిద్దలో..

**నాగల్‌గిద్ద, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త:** మండలంలోని ఆయా గ్రామాల్లో బుధవారం తొలిపూజలందుకునే పార్వతీ తనయుడు వినాయక నవరాత్రి ఉత్సవాలను పురష్కరించుకుని అందంగా అలంకరించిన మండపాల్లో కొలువుదీరని వక్రతుండుడిని భక్తుల దర్శించుకున్నారు. మండలంలోని కరస్‌గుత్తి గ్రామంలో ఏర్పాటు చేసిన లంబోదరుడిని గురువారం తహసీల్దార్ విజయ్ కుమార్ తన సిబ్బందితో చేరుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామంలోని భక్తులు మండపం వద్దకు చేరుకుని తమ మొక్కుబడులు చెల్లించుకుని పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

## వినాయక మండపం ప్రారంభం

**పటాన్‌చెరువు, సెప్టెంబరు 1, ప్రభాతవార్త:** బొల్లారం మున్సిపాలిటీ బిసి కాలనీలో కొత్తగా నిర్మించిన వినాయక మండప షెడ్డును బుధవారం మున్సిపల్ కౌన్సిలర్, టిఆర్ఎస్ నాయకులు ప్రారంభించారు. ఈ సందర్బంగా చంద్రారెడ్డి మాట్లాడుతూ గణేష ఉత్సవ కమిటి సభ్యులకు తన వంతు సహకారం అందించేందుకు సిద్దంగా ఉంటానని, ఉత్సవాలు ఘనంగా జరుపుకోవాలని చంద్రారెడ్డి వివరించారు. కౌన్సిలర్, నాయకులు గోపాలమ్మ, బీరప్ప, సంజీవ్, సత్యనారాయణ, వెంకట్, శ్రీను, సందీప్, గణేష్ తదితరులు ఉన్నారు.

## వాడవాడలా కొలువుదీరిన గణనాథులు


ఎమ్మెల్యేను గజమాలతో సత్కరిస్తున్న దృశ్యం

**సంగారెడ్డి, సెప్టెంబరు 1, ప్రభాతవార్త:** జహీరాబాద్ డివిజన్ పరిధిలోని ఆయా మండలాల్లో బుధవారం నవరాత్రి ఉత్సవాలను ఘనంగా ప్రారంభించుకున్నారు. నియోజకవర్గ కేంద్రమైన జహీరాబాద్‌తో పాటు డివిజన్ పరిధిలోని న్యాల్‌కల్, రాయికోడ్, ఝరాసంగం, కోహీర్, మొగుడంపల్లి, రాయికోడ్ మండలాల్లోని ఆయా గ్రామాల్లో అందంగా ముస్తాబు చేసిన వినాయక మండపాల్లో బొజ్జగణపయ్యలు ప్రతిష్టించుకుని పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. మండపాలను రంగు రంగుపూలతో,విద్యుత్ దీపాలతో అందంగా అలంకరించుకున్నారు. గురువారం ఆయా మండపాల వద్దకు భక్తులు పెద్ద సంఖ్యలో చేరుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

## కరెంట్‌షాక్‌తో గురుకుల విద్యార్థి మృతి

**సంగారెడ్డి, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త:** మునిపల్లి మండలంలోని లింగంపల్లి రెసిడెన్షియన్ కళాశాలలో పదవ తరగతి చదువుతున్న సాయికిరణ్ గౌడ్ (15), కరెంట్ షాక్ వళ్ల మృతిచెందినట్లు మునిపల్లి ఎస్ఐ రాజశేఖర్ తెలిపారు. మృతిచెందిన విద్యార్థి మెదక్ జిల్లా పాపన్నపేట మండలం మల్లంపేట గ్రామానికిచెందిన వాడని ఎస్ఐ రాజశేఖర్ తెలిపారు. గణేష్ ఉత్సవాలలో భాగంగా పాఠశాలలో వద్ద ఏర్పాటు చేసిన వినాయక మండపంలో కరెంట్‌కు సంబంధించిన పనులు కొనసాగుతుండగా వర్షం రావడంతో విద్యార్థులు లోపలివెళ్లారు. సాయికిరణ్ గౌడ్ అనే విద్యార్థి అనుకోకుండా కరెంట్ తీగ అనుకొని ఉన్న ఒకరాడ్‌కు తకడంవలన షాక్ తగిలి అక్కడికక్కడే పడిపోయాడు. అది గమనించిన విద్యార్థులు, ఉపాధ్యాయులు జహీరాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వైద్యులు విద్యార్థిని పరిశీలించి అతను చనిపోయడని చెప్పారు. విషయం తెలుసుకున్న తల్లిదండ్రులు బోరున విలపించారు. వీరికి ఒక్కడే కొడుకని వారు కన్నీరు మున్నీరయ్యారు. విద్యార్థి మృతికి కారణమైన పాఠశాల సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని, మృతుని కుటుంబానికి 50 లక్షల నష్టపరిహారంతో పాటు ప్రభుత్వ ఉద్యోగం ఇచ్చి ఆదుకోవాలని పలు సంఘాలు (పిడిఎస్‌యు, బిఎంఎస్) డిమాండ్ చేశారు. విద్యార్థి తండ్రి శ్రీనివాస్ గౌడ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నట్లు మునిపల్లి ఎస్ఐ రాజశేఖర్ తెలిపారు.

## శ్రీరేణుక ఎల్లమ్మ హుండీని దక్కించుకున్న కృష్ణగౌడ్

**కౌడిపల్లి, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త:** మెదక్ జిల్లా కౌడిపల్లి మండల కేంద్రంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన రేణుక ఎల్లమ్మ మాత విగ్రహ ప్రతిష్టాపన ఉత్సవంలో భక్తులు వేసిన కానుకలకు హుండీ వేలపాటలో రూ. 14,800లకు చంద్రం కృష్ణగౌడ్ దక్కించుకున్నారు. కౌడిపల్లి మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన రేణుక ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం ఈ నెల 19 నుంచి 26వరకు ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. మరి బియ్యం సమర్పించే ప్రత్యేక పూజలో భాగంగా హుండీ వేలంపాట వేలంపాట నిర్వహించారు. ఈ వేలంపాటలో నలుగురు సభ్యులు పాల్గొనగా చంద్రం కృష్ణగౌడ్ రూ.14,800 అధికంగా పాటపాడి అమ్మవారి హుండీ మొదటి ఆదాయం తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో గౌడ హక్కుల పోరాట సంఘం రాష్ట్ర నాయకులు చంద్రం దుర్గా గౌడ్, వేలం పాటదారులు ఒబలా షీరాజుగౌడ్, ఒబలాషి రమేష్‌గౌడ్, పొన్నం బాలగౌడ్, గౌడ నాయకులు పుండరీకంగౌడ్, వెంకటాపురం యాదగౌడ్, మనోహర్ గౌడ్, చంద్రకిషోర్‌గౌడ్, చంద్రంవెంకట్ గౌడ్ పాల్గొన్నారు.

